భవిష్యత్ ప్రజాపాలన

మూ వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 273 సోమవారం , నవంబర్ 02, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

మురసు తుఫానును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది రాక



అమరావతి, నవంబర్ 01: మురసు తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశిం చారు. తుఫాను ప్రభావిత జిల్లాలకు సిబ్బంది, యంత్రాలు, సామగ్రిని ముందుగానే తరలించాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్న 48 గంటల్లోనే మిగతా2లో...

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

రాంలీలా మైదానంలో ఓట్ బచావోదేశ్ బచావో సభ

తెలుగు రాష్ట్రాల నుంచి 8 వేల మంది హాజరు



2లో


2లో

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

92 పట్టణ స్థానిక సంస్థల్లో ఓటింగ్ పూర్తి

తుది పోలింగ్ శాతం సోమవారం ప్రకటిస్తామన్న ఎన్నికల సంఘం

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు.. 10,262 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న ఓటర్లు

మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

● దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర ● 'రాంలీలా' వేదిక సందేశాన్ని గ్రామాలకు తీసుకెళ్లండి: సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



న్యూఢిల్లీ, నవంబర్ 01: నరేంద్ర మోడీని ఓడించేందుకు కాంగ్రెస్ వానర సైన్యం పోరాడుతోందని, ఈ పోరాటంలో విజయం సాధించే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను వానర సైన్యంగా అభివర్ణించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో' నినాదంతో బీజేపీ నేతలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి మోడీ రెండుసార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలని భావించారని విమర్శించారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును తొలగించేందుకు ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లు తొలగించారని, మరో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ పలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 'ఓట్ బచావోదేశ్ బచావో' ర్యాలీ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు నాంది అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

● ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు ● బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా? మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్


2లో

రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయకపోవడంతోనే రాష్ట్రంలో కరవు పరిస్థితులు

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ



ఆదిలాబాద్, , నవంబర్ 01: రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేని పాలన ఫలితమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోయ డంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. సుమారు 35 లక్షల ఎకరాల్లో వానాకాలం పంటకు నష్టం వాటిల్లిందని, 750 టీఎంసీల నీటిని వృథాగా


2లో

ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ


దీపావళికి ముందే ధరల బాదుడు

- వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై మరో రూ.10 పెంపు


2లో

నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

● దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ● వర్షపాతం లోటు తప్పదంటున్న భారత వాతావరణ శాఖ



2లో

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

న్యూఢిల్లీ, నవంబర్ 01: ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావోదేశ్ బచావో' భారీ బహిరంగ సభతో ఢిల్లీ జనసంద్రమైంది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, నిరసనకారులతో రాంలీలా మైదానం, కన్నాట్ ప్లేస్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం మింటో రోడ్ జంక్షన్ నుంచి సభా ప్రాంగణం వరకు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో', 'ఓట్ చోర్‌గద్దీ ఛోడ్' నినాదాలతో మద్దతుదారులు హోరెత్తించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తదితర నేతలు ఓపెన్ టాప్ వాహనాల్లో ర్యాలీకి చేరుకున్నారు. ప్రియాంకాగాంధీ, ఫరూక్ అబ్దుల్లా, తేజస్వి యాదవ్, సంజయ్ రౌత్, సుప్రియా సూలే తదితరులు కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా వివిధ రాష్ట్రాల మద్దతుదారులు సంప్రదాయ దుస్తులు, జానపద నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు. **తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలింపు** సభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 8 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. దీంతో తెలంగాణ, ఏపీ భవన్‌లు కిటకిటలాడాయి. తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సమయంలో సీపీఐ నేత డి. రాజా అస్వస్థతకు గురికాగా, రాహుల్‌గాంధీ తన కాన్వాయ్‌ను నిలిపి ఆయనను ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. భారీ సభ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సుమారు 10 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అమరావతి, నవంబర్ 01: ఆంధ్రప్రదేశ్‌లో 92 పట్టణ స్థానిక సంస్థలకు ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 99.35 లక్షల మంది ఓటర్ల కోసం 11,378 పోలింగ్ కేంద్రా లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 48.03 శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ సిబ్బంది నుంచి పూర్తి వివరాలు అందిన అనంతరం తుది పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని తెలిపారు. విజయ వాడ నగరపాలక సంస్థ 55వ డివిజన్‌లో సాంకేతిక కారణాలతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం కావడం తో రాత్రి 7.30 గంటల వరకు ఓటింగ్‌కు అనుమతి ంచారు. **చెదురుమదురు ఘటనలు.. 275 కేసులు** కడప, కర్నూలు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదైనట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలి ంచి, ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.**3న ఓట్ల లెక్కింపు** ఈ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన 10,262 మంది అభ్యర్థుల భవి తవ్యం బ్యాలెట్ పెట్టెల్లో భద్రంగా ఉంది. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు

బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా?

మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్



పులివెందుల, నవంబర్ 01:పోలీసుల సహకారంతో టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పలు పోలింగ్ కేంద్రాలను టీడీపీ కార్యకర్తలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వైసీపీ ఏజెంట్లను కేంద్రాల్లోకి అనుమతించడం లేదని, ఓటు వేసేందుకు వచ్చిన వారిని ఇప్పటికే ఓటు వేశారంటూ వెనక్కి పంపుతున్నారని తెలిపారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై దాడి చేశారని, కౌన్సిలర్ అభ్యర్థులను పోలీసులు స్టేషన్‌కు తరలించారని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపైనా దాడులు జరిగినట్లు ఆరోపిం చారు.ఈ ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు జగన్ తెలిపారు. సుమారు 70 మంది ఏజెం ట్లతో కలిసి మున్సిపల్ రిటర్నింగ్ అధికారిని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. పులివెందులతో పాటు కడప, జమ్మలమడుగు, మదనపల్లె, తాడిపత్రి, చీమకుర్తి మున్సిపాలిటీల్లోనూ దౌర్జన్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొంటూ, ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

మురసు తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణకు భారీ వర్ష సూచన!

ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. మరో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్‌లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్, నవంబర్ 01: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే అక్టోబర్ 28న 'అర్నబ్' తుఫాన్ తీరం దాటగా, వారం రోజులు గడవకముందే మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడనుంది. సోమ, మంగళవారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.**ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్** మురసు తుఫాన్ ప్రభావంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.**మంగళవారం అత్యంత భారీ వర్షాలు**మురసు తుఫాన్ నెల్లూరునర్సాపూర్ మధ్య దక్షిణ కోస్తాంధ్ర తీరాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయంలోపు దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మంగళవారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. **హైదరాబాద్‌లోనూ వర్షాలు**రాజధాని హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగవచ్చని వెల్లడించింది. ప్రజలు వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

దీపావళికి ముందే ధరల బాదుడు

న్యూఢిల్లీ, నవంబర్ 01:దీపావళి పండుగకు ముందే వాణిజ్య గ్యాస్ ధరలు పెరిగాయి. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.10 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. నవంబర్ 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.2,820కు, హైదరాబాద్‌లో రూ.3,065కు చేరింది. వరుసగా మూడు నెలలుగా ధరలు పెరుగుతుండటంతో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడనుంది. గృహావసరాల వంటగ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు.

నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

న్యూఢిల్లీ, నవంబర్ 01:దేశంలో నవంబర్ నెలలోనూ ఎండల తీవ్రత కొనసాగనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో చలి ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలు ప్రాంతాల్లో అధికంగా ఉండనున్నాయని తెలిపింది. అక్టోబర్ 31న విడుదల చేసిన నెలవారీ వాతావరణ అంచనాల ప్రకారం హిమాలయ పర్వత ప్రాంతాల దిగువన ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మరోవైపు నవంబర్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. దీర్ఘకాల సగటు వర్షపాతంలో కేవలం 77 శాతం మాత్రమే నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దక్షిణ భారతదేశంలోనూ ఇదే పరిస్థితి ఉండనుందని, సాధారణంగా 118.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే ప్రాంతంలో ఈసారి 77 శాతం మాత్రమే వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలమైన ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతున్నాయని, నవంబర్, డిసెంబర్ నెలల్లోనూ ఇవి కొనసాగవచ్చని తెలిపింది. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరవు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. అవసరమైతే తెలంగాణ, తమిళనాడు నుంచి అదనపు సిబ్బంది, పరికరాలను తెప్పించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది వచ్చినట్లు మంత్రి తెలిపారు. తమిళనాడు కూడా సహకరించేందుకు అంగీకరించిందన్నారు.తుఫాను సహాయక చర్యల కోసం తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది, యంత్రాలు పంపాలని కోరారు. సోమవారం నుంచి ప్రతి నాలుగు నుంచి ఆరు గంటలకు తుఫాను పరిస్థితులపై బులెటిన్లు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఓటు చోరీ వ్యవహారంలో ప్రధాని మోడీ పాత్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఓటర్ల జాబితాలో అక్రమాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సముద్రంలోకి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. మరోవైపు యూరియా కొరత, విద్యుత్ సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. సాగునీరు, పెట్టుబడి సాయం, ఎరువులు సకాలంలో అందక రైతులు నష్టాల పాలవుతు న్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని పట్టించు కోకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సభకు ముందు కేటీఆర్ నేరడిగొండ, తలమడుగు మండలాల్లో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యలు, పంట నష్టాలకు పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ రైతు గర్జన సభలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

● ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్, నవంబర్ 01:జనగణనలో ఓబీసీల కులగణన కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని, ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం బహిరంగ లేఖ రాశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన లెక్కలు లేకపోవడంతో వారికి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల తరహాలో ఓబీసీల జనాభాను కూడా ప్రత్యేకంగా లెక్కించాలని సూచించారు. అలాగే ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంప్రదా యాలను గుర్తించి వారి మత నమోదుకు జనగణనలో ప్రత్యేక కాలమ్ కల్పించాలని కోరారు. ఈ రెండు అంశాలపై వేర్వేరు తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కవిత తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

కేబుల్ ఛానల్ జర్నలిస్టుల పోరాటానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

- ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసేన్ నవంబర్ 01: తమ డిమాండ్ల సాధనకై కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళ జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో అనేక ఏళ్ళుగా నడుస్తున్న కేబుల్ ఛానళ్ళను ప్రభుత్వం అణిచి వేసే కుట్ర చేస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్‌లు ధ్వజమెత్తారు. చిన్న పత్రికలను, కేబుల్ చానళ్ళ సంఖ్యను కుదించాలనే కుట్రలో భాగంగానే ఇటీవల ఇంటర్నెట్ ప్రోటోకాల్ నెట్వర్క్ ద్వారా నడుస్తున్నాయనే సాకుతో అనేక కేబుల్ చానళ్ళకు, వాటిలో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అక్రెడిటేషన్ కార్డుల జారీలో అనేక అవకతవకలు జరిగాయని, లక్షల రూపాయల పెట్టుబడితో నడుపుతున్న అసలైన కేబుల్ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అనర్హులకు ఇచ్చారని వారు ఆరోపించారు.కేబుల్ చానళ్ళ నిర్వహకులూ జర్నలిస్టులే అని, వీళ్ళు ప్రభుత్వాన్ని



అడుగుతున్నది కేవలం అక్రెడిటేషన్లు తప్ప గొంతెమ్మ కోర్కెలు కావని అన్నారు. కేబుల్ చానళ్ళకు గతంలో జిల్లాకు నాలుగు కార్డులు, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఉండగా వీటిని సగానికి తగ్గించారని, దీనివల్ల కేబుల్ చానళ్ళు ఒకవైపు ప్రభుత్వం నుంచి అడ్వర్టయిజ్మెంట్లు లేక మరోవైపు అక్రెడిటేషన్ కార్డులు లేక అనేక చానళ్ళు మూతపడే పరిస్థితి నెలకొందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిజం వృత్తి పై ఆధారపడి ఎన్నో ఏళ్ళుగా కేబుల్ చానళ్ళు నడుపుతున్న వేలాది మంది జర్నలిస్టులను ప్రభుత్వం రోడ్డున పడేస్తుందని ధ్వజమెత్తారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వాలు చిన్న పత్రికలను, కేబుల్ ఛానళ్ళను చిన్నచూపు చూడడం సరైంది కాదని, ఐపీ ఛానళ్ళ పేరుతో కేబుల్ చానళ్ళను మూసివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రభుత్వం జర్నలిస్టులకు 44 వేలకు పైగా అక్రెడిటేషన్లు ఇస్తుందని చెప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...ఇప్పటి వరకు ఎన్ని అక్రెడిటేషన్లు ఇచ్చారు, ఎవరికి ఇచ్చారనే విషయాలను వెల్లడించాలని అన్నారు. చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న కేబుల్ చానళ్ళకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా న్యాయ బద్ధంగా అక్రెడిటేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అక్రెడిటేషన్ల కోసం కేబుల్ చానళ్ళ యజమానులు, జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, రేపు రెండో తేదీన హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని I&PR కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో పాల్గొంటామని తెలిపారు.

ప్రాణాలు కాపాడిన చేతులకు.. భద్రత కరువు

- కోవిడ్‌లో సేవలందించిన వారే.. నేడు కుటుంబాల కోసం రోడ్డెక్కారు
- కార్లు శుభ్రం చేస్తూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వినూత్న నిరసన
- 20వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె.. 78 కేడర్ల క్రమబద్ధీకరణే ప్రధాన డిమాండ్

నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :కరోనా మహమ్మారి విజృంభించిన వేళ.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులకు నేడు ఉద్యోగ భద్రత కరువైంది. నాడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండి పనిచేసిన వారే.. నేడు తమ కుటుంబాల భవిష్యత్తు కోసం రోడ్డెక్కారు. తమ నిరసనను వినూత్న రీతిలో వ్యక్తం చేస్తూ ఆదివారం కార్లను శుభ్రం చేశారు. ఎన్‌హెచ్ఎం జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకుంది.

కోవిడ్ సేవలకు గుర్తింపు ఏదీ?

కరోనా సమయంలో కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలందించామని ఎన్‌హెచ్ఎం జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలకంగా పనిచేసిన తమకు నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం విచారకరమన్నారు. తమ పిల్లల చదువులు, కుటుంబ అవసరాల కోసం రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

78 కేడర్ల క్రమబద్ధీకరణే లక్ష్యం

ఎన్‌హెచ్ఎం పరిధిలో పనిచేస్తున్న 78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించడమే తమ ప్రధాన డిమాండ్ అని నాయకులు స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి ప్రజారోగ్య వ్యవస్థకు సేవలందిస్తున్న ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.

జాలి వద్దు.. న్యాయం చేయాలి

ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తమ సమస్యలపై తక్షణమే స్పందించి చర్చలకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అదనపు ప్రయోజనాలు కోరడం లేదని.. తమ సేవలకు గుర్తింపు, ఉద్యోగాలకు భద్రత, కుటుంబాల భవిష్యత్తుకు భరోసా మాత్రమే ఆశిస్తున్నామని పేర్కొన్నారు. 20 రోజులుగా శాంతియుతంగా







నిరసనలు కొనసాగిస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

మా కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

కోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడిన తమ సేవలను గుర్తించి 78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డాక్టర్ బాలకృష్ణ, దామగట్ల కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, హైమవతి, శ్రీనివాసులు, డాక్టర్ సంధ్య, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీ రాంలీలా మైదానం నుంచి....



- ఎన్నికల సంఘం స్వతంత్రతను కోల్పోతోంది..
- బీజేపీ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం చేస్తుంద్రు
- గత ఐదారేళ్లుగా రాహుల్ గాంధీ హెచ్చరిస్తున్నా పట్టించుకోలేదు
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసేన్ నవంబర్ 01: ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కోల్పోయి బీజేపీ ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పేరుతో దేశంలోని అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్ల అభిప్రాయాలను సైతం ప్రధాన ఎన్నికల కమిషనర్ పరిగణనలోకి తీసుకోవడం లేదని స్వయంగా కమిషనర్లు పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని అన్నారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన 'చలో ఢిల్లీ– ఓట్ బచావో, దేశ్ బచావో' మహా ర్యాలీకి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. గత ఐదారేళ్లుగా రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాలో అక్రమాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. తొలుత కొందరు ఈ అంశాన్ని రాజకీయ విమర్శగా భావించినప్పటికీ, ఇప్పుడు ఎన్నికల సంఘంలోని సభ్యుల నుంచే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా కాకుండా తన స్వతంత్ర నిర్ణయాలతో పనిచేయాలని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి అర్హత కలిగిన పౌరుడికి సమానమైన ఓటు హక్కును కల్పించిందని, ఆ హక్కును హరించడమంటే ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీయడమేనని భట్టి విక్రమార్క అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి లక్షలాది మంది ప్రాణత్యాగం చేశారని, ఎంతోమంది మహనీయుల కృషి ఫలితంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించారని గుర్తుచేశారు. ఖర్గే, రాహుల్ గాంధీల పిలుపుతో



నుంచి 25 వేల ఓట్ల తొలగింపు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ముదిరాజులను బి సి డి గ్రూప్ నుంచి బిసి ఏ గ్రూపులోకి చేర్చవద్దని

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రజక సంఘం, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది



హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసేన్ నవంబర్ 1: సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో వితేకరుల సమావేశంలో విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ వెంకట్ మాట్లాడుతూ ముదిరాజులను బిసిడి గ్రూపు నుంచి ఏ గ్రూప్ లోకి మార్చవద్దని ముఖ్యమంత్రిని కోరారు బీసీ ఏ గ్రూపులో అనేకమంది పేదలు ఉన్నారని వారి సమస్యలు ఇప్పుడే పరిష్కారం అవుతున్నాయని ఇప్పుడే రిజర్వేషన్లు తీసేసే కార్యక్రమం చేయవద్దని ఆయన కోరారు బీసీఏలో 35 లక్షల మంది ఉన్నారని వీరందరూ ఏ పార్టీ సపోర్ట్ చేస్తే ఆ పార్టీ అధికారం ఉంటుందని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు బీసీ ఏ గ్రూపులో ఉన్న కులాలను సంప్రదించకుండా డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి రవీంద్రభారతిలో ముదిరాజులను బిసి డి గ్రూప్ నుంచి బిసి ఏ గ్రూపులో మారుస్తామని చెప్పడం భావ్యం కాదని ఆయన అన్నారు బీసీ ఏ గ్రూపులో ఉన్న కులాలు ఏం కావాలని ఆయన ప్రశ్నించారు రాజకీయ లబ్ధి కోసం ముదిరాజులకు బిసి ఏ గ్రూపులో ఉన్న కులాలకు మధ్యన పోటీ పెట్టవద్దని ఆయన కోరారు రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పలయ్య మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా పెనుకబడి ఉన్నారని ఇప్పుడే రజకుల అభివృద్ధి జరుగుతున్న తరుణంలో రాజకీయాల మధ్య చిచ్చుపెట్టి ముదిరాజులను బిసి డి గ్రూప్ నుంచి బిసి ఏ గ్రూపులో కలుపుతామని చెప్పడం ఇది సరైన పందా కాదని ఆయన చెప్పారు ఈ సమావేశంలో తిరుపతయ్య పుల్లయ్య నాగేష్ రంగస్వామి మాజీ ఎంపిటిసి సావిత్రి పాండు ఆంజనేయులు కృష్ణ రఘునందన్ మణికంఠ జూపల్లి అంజయ్య బంగారు వెంకటేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు అవసరం అనుకుంటే ఉద్యమాలు చేయడం సిద్ధమని వారందరూ ప్రకటించారు.



కాలనీ రహదారులకు మహర్దశ కల్పించాలి..

- సీసీ రోడ్ల కోసం వినతి
- గుంతలు, బురదతో ప్రజల అవస్థలు..
- సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగా రెడ్డి జిల్లా: కాలనీలో నెలకొన్న రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలోని పలు అంతర్గత వీధుల్లో సీసీ రోడ్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో రహదారుల అభివృద్ధి అత్యంత కీలకమని పేర్కొన్నారు. కాలనీలోని కొన్ని వీధుల్లో సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చిన్నపాటి ప్రయాణం కూడా కష్టంగా మారిందని వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారులపై నీరు నిలిచిపోవడం, బురద పేరుకుపోవడం, గుంతలు ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షాకాలంలో తప్పని ఇబ్బందులు

కాలనీలోని అంతర్గత రహదారులు సక్రమంగా లేకపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే యువత, మహిళలు, వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారని ప్రతినిధులు తెలిపారు. రోడ్లపై గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో వాటి లోతు తెలియక



వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, ఇతర వైద్య సేవల వాహనాలు కాలనీలోకి సులభంగా చేరుకునేందుకు మెరుగైన రహదారులు అవసరమని వివరించారు.

శాశ్వత పరిష్కారం చూపించాలి

ఏళ్ల తరబడి ఎదురవుతున్న రోడ్ల సమస్యను తాత్కాలిక మరమ్మతులతో కాకుండా శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని కాలనీ ప్రతినిధులు కోరారు. కాలనీలో సీసీ రోడ్లు నిర్మిస్తే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు దుమ్ము, బురద సమస్యలు కూడా తగ్గుతాయని తెలిపారు. రోడ్ల నిర్మాణానికి ముందు అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, మురుగునీరు రహదారులపైకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం

కాలనీలో సీసీ రోడ్లు అవసరమైన వీధులను సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలింపజేసి, నిర్మాణానికి అవసరమైన అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు. అవసరమైన నిధులు మంజూరు చేయించి, పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాలనీలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రావాలని, అభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు గుర్తించి పరిష్కరించినప్పుడే స్థానిక ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని కాలనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమ కాలనీ రహదారుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సీసీ రోడ్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మకట్లాల్, రాజు, మధు, వేణుగోపాల్ తదితర కాలనీ ప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

మురాసు తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

--భారీ వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : భారత వాతావరణ శాఖ (×వీణ) జారీ చేసిన హెచ్చరికల ప్రకారం మురాసు తుపాను ప్రభావంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో నవంబర్ 2వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ ఉదయం 8:30 గంటల వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. నవంబర్ 3, 4 తేదీల్లో ఎల్లో అలర్ట్ ఉన్నట్లు పేర్కొన్నారు. మురాసు తుపాను నవంబర్ 2వ తేదీ రాత్రి 11:30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ తెల్లవారుజామున 4 గంటల మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీ మధ్యాహ్నం నుంచి ఈదురుగాలుల తీవ్రత పెరిగి, రాత్రి నుంచి నవంబర్ 3వ తేదీ మధ్యాహ్నం వరకు గంటకు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌ల కింద ఆశ్రయం పొందవద్దని, పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల



విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సేవల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 08540- 230201 నెంబర్కు సంప్రదించాలని కోరారు. జిల్లా ప్రజలు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కోరారు.

పారిశ్రామిక అభివృద్ధికి మెరుగైన మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం కీలకం



- హైతాబాద్‌లో సిటీ ఆర్ ఎల్ ఎస్ వెల్‌స్పన్ పరిశ్రమల సందర్శన - రేడియల్ రోడ్డు నిర్మాణ పనుల క్షేత్రస్థాయి పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

హైద్రాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ నవంబర్ 01: రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, హైతాబాద్ ప్రాంతంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా , సిటీ ఆర్ ఎల్ ఎస్ వెల్‌స్పన్ పరిశ్రమలను సందర్శించి, ఆయా సంస్థల కార్యకలాపాలు, పారిశ్రామిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అనంతరం అక్కడ నిర్మాణంలో ఉన్న రేడియల్ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొదటగా సిటీ ఆర్ ఎల్ ఎస్ వెల్‌స్పన్ పరిశ్రమలను సందర్శించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆయా సంస్థల ప్రతినిధులతో మాట్లాడి, కంపెనీల కార్యకలాపాలు, ఉత్పత్తి సామర్థ్యం, పారిశ్రామిక అవసరాలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను తెలుసుకున్నారు. పరిశ్రమల ప్రతినిధులు తమ సంస్థల కార్యకలాపాలు, భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, వాటి నిర్వహణ, రవాణా సౌకర్యాల ప్రాధాన్యతపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. అనంతరం హైతాబాద్ ప్రాంతంలో చేపడుతున్న రేడియల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యంగా రేడియల్ రోడ్డు నంబర్-2లో చైనేజ్ 20.50 కిలోమీటర్ల వద్ద జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనుల స్థితిగతులు, సాంకేతిక అంశాలు, పనుల అమలుకు సంబంధించిన వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు మెరుగైన రహదారి అనుసంధానం, పటిష్టమైన మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన రవాణా సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పారిశ్రామిక కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ పర్యటనలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆర్డీఓ పార్థసింహా రెడ్డి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, తహసీల్దార్, కంపెనీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు తరగతులు ప్రారంభం

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రంలో ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ఆదివారం తరగతులను ప్రారంభించిన్నట్టు కళాశాల కో-ఆర్డినేటర్ ఎం. అంజయ్య తెలిపారు. అనంతరం ఇండక్షన్ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు పలు ముఖ్యమైన విషయాలపై సూచనలు చేశారు. డిగ్రీలో కొత్తగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు విద్యా విధానం, ఉన్నత విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు, కెరీర్ అభివృద్ధి వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న వివిధ స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు, స్కాలర్‌షిప్ అవకాశాలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ విద్యా ప్రగతితో పాటు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆదివారం నుండి ప్రారంభమైన తరగతులకు క్రమం తప్పకుండా హాజరై విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.








మాల్ వేంకటేశ్వర్ నగర్‌లో ఘనంగా లైఫ్ స్టార్ హాస్పిటల్స్ మొదటి వార్షికోత్సవం

- హాజరైన బీ=ూ రాష్ట్ర నాయకులుఎవైద్య సేవల్లో ఏడాది పూర్తి చేసుకున్న లైఫ్ స్టార్
- నిరుపేదలకు బాసటగా నిలిచిన హాస్పిటల్ కు అభినందనల వెల్లువ
- చింతపల్లి మండలంలో వైద్య రంగానికి కొత్త వెలుగు
- లైఫ్ స్టార్ హాస్పిటల్స్ వార్షికోత్సవ వేడుక తక్కువ ఖర్చుతో అన్ని రకాల సర్జరీలు
- లైఫ్ స్టార్ హాస్పిటల్స్‌ను కొనియాడిన బీ=ూ నేత భీల్యా నాయక్
- లైఫ్ స్టార్ హాస్పిటల్స్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కేతావత్ భీల్యా నాయక్



చింతపల్లి మండలం / మాల్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద: చింతపల్లి మండల పరిధిలోని మాల్ వేంకటేశ్వర్ నగర్‌లో గల లైఫ్ స్టార్ హాస్పిటల్స్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హాస్పిటల్ యాజమాన్యం వినోద్ కుమార్, శ్రీనివాస్ రావు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా BRS పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేతావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ... హైదరాబాద్‌కు వెళ్లకుండా మనకు దగ్గరలోనే అధునాతన వైద్య సేవలను, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అందిస్తూ, ఏడాది కాలంలోనే ఎంతో మందికి వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందడం చాలా గొప్ప విషయమన్నారు. తక్కువ ఖర్చుతో అన్ని రకాల సర్జరీలు అందించి, నిరుపేదలకు బాసటగా నిలుస్తున్న లైఫ్ స్టార్ హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య నిపుణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ హాస్పిటల్ మరింత అభివృద్ధి చెంది, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య, BRS గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ, గొట్టె పర్వతాలు, కేతావత్ హరి నాయక్, కాశగోని యాదయ్య, నరేష్ పోలేపల్లి, శేఖర్, రాజీవ్, మోగుతాల దుర్గయ్య గౌడ్, పిట్టల యాదయ్య, జైపాల్ నాయక్, నాగార్జున, గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం

అదనపు కలెక్టర్ జి. చెన్నయ్య

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లాలో బియ్యం కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలకే బియ్యాన్ని విక్రయించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య జిల్లాలోని వ్యాపారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్ణీత ధరల కంటే అధికంగా బియ్యం విక్రయిస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అదనపు కలెక్టర్ బి చెన్నయ్య వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధుల మధ్య నిర్వహించిన సమావేశంలో వివిధ రకాల బియ్యం విక్రయాలకు సంబంధించి గరిష్ఠ ధరలను ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం తెలంగాణ బీపీటీ బియ్యం కిలో రూ.66, సోనా బియ్యం కిలో రూ.74, శ్రీరామ్ గోల్డ్ బియ్యం కిలో రూ.79కు మించి విక్రయించరాదని అయన స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, హోల్‌సేల్ డిపో నిర్వాహకులు, చిల్లర వ్యాపారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన బియ్యం న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులందరూ జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య కోరారు.



స్ట్రోలింగ్ పాయింట్స్ / హరీశ్ రావు మీడియా సమావేశం



- అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఉంటే అది రేవంత్ రెడ్డికే వస్తుంది
- అబద్ధానికి అంగీ లాగు తొడిగితే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కే ఉంటది

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ నవంబర్ 1: వంటంతా మేము వండితే, చివర్లో గంట తిప్పి నేనే వండినా అంటున్నడు.. ఇది ఓట్ చోరీ కాదు, పక్కా క్రెడిట్ చోరీ.. జడ్జిమెంట్ కాపీ చేతికి రాకముందే మియాపూర్ భూములు అమ్మమని కలెక్టర్‌ను పరుగులు పెట్టిస్తున్నడు. ఎవరి దగ్గర అడ్వాన్సులు తీసుకున్నవ్ రేవంత్ రెడ్డి?.. మంచిరేవుల గ్రేహౌండ్స్ భూమి కేసు 2010లో కాంగ్రెస్ హయాంలో ఓడిపోయింది. నాడు ఏజీని కోర్టుకు పంపకుండా చిన్న జీపీని పంపి ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు తెచ్చారు. 2017 మే 19న కేసీఆర్ ఆదేశాలతో దేశంలోని అత్యుత్తమ న్యాయవాదులను నియమించాం.. 2021 డిసెంబర్ 31న హైకోర్టు డివిజన్ బెంచ్‌లో బీఆర్ఎస్ విజయం.. 2023 ఆగస్టు 1న సుప్రీంకోర్టులో 142 ఎకరాలు ప్రభుత్వానిదేనని తుది తీర్పు అప్పుడు ఉన్నది కేసీఆర్ ప్రభుత్వమే.. కాంగ్రెస్ ఓడిపోయిన భూమిని గెలిపించింది మేము, నిందలు మాత్రం మాపైనే.. 30 ఏళ్ల గ్రేహౌండ్స్ ప్రహరీ గోడను రాత్రికి రాత్రే కూల్చేశారు. రెండు రోజుల్లో లోపలికి కొత్త గోడ కట్టారు టెండర్ ఎవరిచ్చారు?.. 10 ఎకరాల 10 గుంటల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు వదిలేశారు.. గండిపేట ఎన్ఆర్ఓలో డాక్యుమెంట్ నం. 8886/2026 జీరో వాల్యూ రిజిస్ట్రేషన్.. మార్కెట్ విలువ రూ. 45.39 కోట్లు, కన్సిడరేషన్ వాల్యూ సున్నా.. 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఫీజులో ఒక్క రూపాయి కూడా కట్టలేదు. డ్రీమ్ వ్యాలీ సంతోష్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్, వెంటనే మరో 20 రిజిస్ట్రేషన్లు.. ఎకరం రూ. 100 కోట్లు పలికే చోట రూ. 1,000 కోట్ల ప్రభుత్వ ఆస్తి కొల్లగొట్టారు. భూభారతిలో ఈ రోజుకూ ఆ భూమి గ్రేహౌండ్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ పేరు మీదే ఉంది. ముఖ్యమంత్రి కనుసన్నల్లో కాకపోతే గ్రేహౌండ్స్ గోడ కూల్చే దమ్ము ఎవరికుంటుంది?.. ఫైరింగ్ రేంజ్ కోసం సేకరించిన మరో 10 ఎకరాల నోటిఫికేషన్ రద్దు అప్పీల్‌కు వెళ్లలేదు. జడ్జి పేరా 134లో



కొత్త నోటిఫికేషన్ ఇవ్వొచ్చని రాసినా మూడు నెలలుగా కదలిక లేదు. మంచిరేవులలో మొత్తంగా రూ. 2,000 కోట్ల కుంభకోణం.. గోల్డ్‌స్టోన్ ప్రసాద్ సోదరుడిని జైలుకు పంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. రిజిస్ట్రేషన్ చేసిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను అదే రోజు కేసీఆర్ సస్పెండ్ చేశారు. 2016 జూన్ 1న జీవో 45తో జాగీర్ అబాలిషన్ యాక్ట్‌కు చట్టబద్ధత కల్పించాం.. మియాపూర్ కేసు సుప్రీంకోర్టులో 192 సార్లు విచారణకు వచ్చింది. అందులో 86 సార్లు వాదించింది బీఆర్ఎస్ నియమించిన వైద్యనాథన్ గారే.. కాంగ్రెస్ వచ్చాక జరిగింది కేవలం 11విచారణలు మాత్రమే.. మియాపూర్ తీర్పుకు పునాది 2023లో మేము గెలిచిన ట్రినిటీ తీర్పులోని పేరా 93.. భూపాలపల్లి అటవీ భూముల కేసును టీడీపీ, కాంగ్రెస్ 20 ఏళ్లు పట్టించుకోలేదు..2021లో అక్రమార్కులను అరెస్టు చేసి జైలుకు పంపింది కేసీఆర్ ప్రభుత్వమే.. భూమి కట్టబెట్టే ఉద్దేశమే ఉంటే వాళ్లను ఎందుకు అరెస్టు చేస్తాం?.. ఎస్ ఎల్ పి 6937/2021 దాఖలు చేసి మూడేళ్లు పోరాడింది బీఆర్ఎస్.. 2024 ఏప్రిల్ 18న తీర్పు అధికారంలోకి వచ్చి మూడు నెలలకే రేవంత్ గెలిచాడా?.. ఐఎంజీ బిల్లీరావుకు ఎకరం రూ. 50 వేలకు 850 ఎకరాలు కట్టబెట్టింది చంద్రబాబే.. అనాడు ఆ టీడీపీ ముఠాలో రేవంత్ రెడ్డి భాగస్వామి కాదా?.. ఐఎంజీ కేసులో 9 ఏళ్లు పోరాడింది బీఆర్ఎస్, తీర్పు వచ్చింది 2024 మార్చి 7న.. అప్పటికి రాష్ట్రంలో న్యాయశాఖ మంత్రి ఎవరో కూడా తెలియదు.. కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికి జింకలను ఆగం చేసినందుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు.. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌లో కుదువపెట్టారు. రూ. 10 వేల కోట్ల అప్పు కోసం ముంబై బ్రోకర్‌కు రూ. 400 కోట్ల కమిషన్.. దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు రేవంత్ రెడ్డి హరీశ్ రావు సవాల్.

ఓట్ బచావో - దేశ్ బచావో - ఢిల్లీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ మహా ధర్నా



- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరు ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ పోరాటం
- ఢిల్లీకి తరలివచ్చిన తెలంగాణ కాంగ్రెస్
- దేవరకొండ నుండి భారీగా కార్యకర్తలు
- మోదీ - అమిత్ షా కనుసన్నల్లో రాజ్యాంగ సంస్థలు
- బీజేపీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్ దిశానిర్దేశం
- మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ధర్నాలో బాలు నాయక్
- మోదీ-అమిత్ షా కనుసన్నల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్న బీజేపీ
- ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ మహా ధర్నా

న్యూఢిల్లీ / దేవరకొండ, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద: దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత, ప్రజల ఓటు హక్కును కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆదివారం ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో- దేశ్ బచావో' మహా ధర్నా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మహా ధర్నాలో తెలంగాణ నుండి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని సంఘీభావం తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం నుండి జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చారు.

తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం: ధర్నాకు ముందు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో



సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు రావడం మంచిది కాదని స్పష్టం చేశారు.

ఎన్నికల సంఘంపై విమర్శలు: ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఓటర్ల జాబితాల సవరణ (SIR) లో అక్రమాలు, ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రాంలీలా మైదానంలో బాలు నాయక్ సంఘీభావం: సీఎం పిలుపు మేరకు నల్గొండ జిల్లా నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాలు నాయక్ ధర్నాలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుండాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఈ పోరాటానికి దేవరకొండ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన పేర్కొన్నారు.

గుండ్లపల్లి మండలం డాక్యా తండాలో ఎక్సైజ్ మెరుపు దాడి

- 20 లీటర్ల నాటు సారా స్వాధీనం
- మహిళపై కేసు దేవరకొండ ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ నాటు సారా స్థావరం
- 180 కిలోల బెల్లం, 90 కిలోల పటిక సీజ్
- నాటు సారా తయారీదారులపై కొరడా
- తండాలో ఎక్సైజ్ పోలీసుల దాడి దేవరకొండ డివిజన్‌లో నాటు సారాపై ఉక్కుపాదం
- కఠిన చర్యలు తప్పవన్న సీఐ హరికృష్ణ

దేవరకొండ / గుండ్లపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద నవంబర్ 02: నాటు సారా తయారీ, విక్రయాలపై దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. దేవరకొండ ఎక్సైజ్ SHO ఆధ్వర్యంలో గుండ్లపల్లి మండలం డాక్యా తండా గ్రామంలో నాటు సారా స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఒక మహిళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఆమె వద్ద నుండి 20 లీటర్ల నాటు సారాయి, 180 కిలోల నల్ల బెల్లం, 90 కిలోల పటికలిను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ జి. హరికృష్ణ మాట్లాడుతూ... దేవరకొండ డివిజన్ పరిధిలో నాటు సారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అక్రమంగా సారా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ప్రజలు కూడా ఇలాంటి సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని కోరారు. ఈ రైడ్‌లో ఎక్సైజ్ ఎస్ఐ మం. గురువయ్య, సిబ్బంది క్రాంతి, సురేష్‌లు పాల్గొన్నారు.

దూరవిద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి!



- **డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య తరగతులు ప్రారంభం..**
- **ప్రభుత్వ సిటీ కళాశాల అధ్యయన కేంద్రంలో నూతన విద్యార్థులకు ఘనంగా అవగాహన కార్యక్రమం..**
- **విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవాలి..**
- **ఐదు వందల మంది విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ముఖ్య అతిథులు ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, డీఎస్పీ గంగాధర్**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా : విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే శక్తివంతమైన సాధనమని, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ పరిస్థితులు ఉన్నత విద్యకు అడ్డంకులు కాకూడదని వక్తలు పేర్కొన్నారు. చదువుకోవాలనే సంకల్పం, సాధించాలనే పట్టుదల ఉంటే ఏ దశలోనైనా విద్యను కొనసాగించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని స్పష్టం చేశారు. దూరవిద్య అనేది సంప్రదాయ విద్యకు ప్రత్యామ్నాయంగా మాత్రమే కాకుండా, ఉద్యోగులు, గృహిణులు, ఆర్థికంగా వెనుకబడినవారు, వివిధ కారణాలతో మధ్యలో చదువు ఆపిన వారికి ఉన్నత విద్యను చేరువ చేసే గొప్ప అవకాశమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని పెంపొందించుకొని పోటీ ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ సిటీ కళాశాల (స్వయంప్రతిపత్తి) అధ్యయన కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థిని, విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యయన కేంద్రం సమన్వయకర్త ప్రొఫెసర్ శంకర్ కుమార్ నాయక్, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, డీఎస్పీ గంగాధర్ హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. సుమారు ఐదు వందల మంది నూతన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని దూరవిద్యా విధానం, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పొందారు.

దూరవిద్యలోనూ సంప్రదాయ విద్యతో సమానమైన ప్రతిభ

ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్ మాట్లాడుతూ దూరవిద్య ద్వారా విద్యనభ్యసించే విద్యార్థులకు, సంప్రదాయ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు మధ్య ప్రతిభాపాటవాల విషయంలో ఎలాంటి తేడా ఉండదని స్పష్టం చేశారు. విద్యార్థి సాధించే విజయం అతను చదివే విధానంపై మాత్రమే కాకుండా, అతని కృషి, పట్టుదల, క్రమశిక్షణ, నేర్చుకోవాలనే ఆసక్తిపై ఆధారపడి ఉంటుందని వివరించారు. దూరవిద్యను ఎంచుకున్న విద్యార్థులు తాము ఎంచుకున్న మార్గం పట్ల ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఇతరులతో పోల్చుకోకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో విద్యకు విస్తృతమైన ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఓపెన్ యూనివర్సిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి, కుటుంబ బాధ్యతల కారణంగా రెగ్యులర్ కళాశాలలకు వెళ్లలేని వారికి, ఉన్నత విద్యను కొనసాగించాలనే ఆసక్తి ఉన్నవారికి దూరవిద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు.

సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాభ్యాసానికి కొత్త దిశ

విద్యారంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని ప్రొఫెసర్ మాలిక్ వివరించారు. డిజిటల్ విద్యా వనరులు, ఆన్‌లైన్ అధ్యయన పద్ధతులు, అందుబాటులో ఉన్న సాంకేతిక సాధనాలను ఉపయోగించుకోవడం ద్వారా విద్యార్థులు తమ అభ్యాసాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చని సూచించారు. పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా చదవడం, సందేహాలను నివృత్తి చేసుకోవడం, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా మంచి విద్యా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనా విధానాన్ని కూడా మార్చుకోవాలని,కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపాలని సూచించారు. కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమే విద్య లక్ష్యం కాదని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే నిజమైన విద్య ఉద్దేశమని వివరించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

ముఖ్య అతిథి డీఎస్పీ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుత ప్రవర్తన ఎంతో ముఖ్యమని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ముందుగా స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని సూచించారు. చదువుతో పాటు మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థికి జీవితంలో ఎన్నో అవకాశాలు వస్తాయని, వాటిని గుర్తించి సద్వినియోగం చేసుకునేవారే విజయం సాధిస్తారని వివరించారు. పరిస్థితులు అనుకూలంగా లేవని నిరాశ చెందకుండా, అందుబాటులో ఉన్న అవకాశాలతోనే ముందుకు సాగాలని సూచించారు. విద్య ద్వారా వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి కూడా తోడ్పడవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

విద్యార్హతతో పాటు నైపుణ్యాలు తప్పనిసరి

ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో పోటీ తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు కేవలం డిగ్రీలు సంపాదించడంతోనే సరిపెట్టుకోకూడదని కార్యక్రమంలో వక్తలు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య పరిమితంగా ఉన్నందున ప్రైవేటు రంగం, స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగం, ఇతర వృత్తిపరమైన అవకాశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని తెలిపారు. తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను అన్వేషించడంతో పాటు, అవసరమైన అదనపు నైపుణ్యాలను నేర్చుకోవాలని చెప్పారు. ముఖ్యంగా కంప్యూటర్ పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే ఆలోచనా విధానం, నాయకత్వ లక్షణాలు ఉద్యోగ సాధనలో కీలకంగా మారుతున్నాయని వివరించారు. ఇంటర్వ్యూలను ఎదుర్కొనే సామర్థ్యం, బృందంతో కలిసి పనిచేయడం, కొత్త సాంకేతికతలను నేర్చుకోవడం వంటి అంశాలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించి ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడానికి కూడా ప్రయత్నించాలని తెలిపారు.

విశ్వవిద్యాలయ నూతన సంస్కరణలపై అవగాహన

అధ్యయన కేంద్రం సమన్వయకర్త ప్రొఫెసర్ శంకర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు విశ్వవిద్యాలయ విద్యావిధానం, అధ్యయన పద్ధతులు, పాఠ్యప్రణాళిక, పరీక్షల విధానం తదితర అంశాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ ఓరియంటేషన్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు తమ కోర్సులకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే తెలుసుకొని ప్రణాళికాబద్ధంగా చదువును కొనసాగించాలని సూచించారు. విశ్వవిద్యాలయం ఇటీవల ప్రవేశపెడుతున్న నూతన సంస్కరణలు, విద్యార్థులకు అందుబాటులోకి వస్తున్న బోధనా సదుపాయాలు, అధ్యయన వనరులు, ఉన్నత విద్యకు సంబంధించిన అవకాశాలను వివరించారు. దూరవిద్యలో విద్యార్థుల స్వీయ అధ్యయనానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, నిర్దిష్ట సమయాన్ని కేటాయించి పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా అభ్యసించాలని సూచించారు. అధ్యయన కేంద్రం ద్వారా అందించే మార్గదర్శకత్వాన్ని వినియోగించుకొని విద్యాపరమైన సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విద్యార్థులకు దూరవిద్యా విధానం, పాఠ్యాంశాల అధ్యయనం, పరీక్షల సన్నద్ధత, విశ్వవిద్యాలయ నిబంధనలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై వివరించారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మధ్యలో నిలిపివేయకుండా, నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని ప్రోత్సహించారు.

ఐదు వందల మంది విద్యార్థులకు దిశానిర్దేశం

ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో సుమారు ఐదు వందల మంది నూతన విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథుల ప్రసంగాలు, అధ్యయన కేంద్రం సమన్వయకర్త, కౌన్సిలర్ల సూచనలు



విద్యార్థులకు దూరవిద్యపై స్పష్టమైన అవగాహన కల్పించాయి. ఉన్నత విద్యను కొనసాగించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం లభించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ అవసరాలు, వ్యక్తిగత పరిస్థితుల కారణంగా రెగ్యులర్ విద్యను కొనసాగించలేని వారికి ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న అవకాశాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యకు వయస్సు అడ్డంకి కాదని, నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ తమ విద్యా ప్రయాణాన్ని కొనసాగించవచ్చనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా అందించారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, దూరవిద్యా విధానంపై ఉన్న సందేహాలను నివృత్తి చేయడం, భవిష్యత్తులో ఎదురయ్యే విద్యా, వృత్తిపరమైన అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం నూతన విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచింది.విద్యను ఆయుధంగా మలుచుకొని తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, సాధించిన జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించాలని వక్తలు సూచించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకుంటే భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యయన కేంద్రం సమన్వయకర్త ప్రొఫెసర్ శంకర్ కుమార్ నాయక్, ముఖ్య అతిథులు ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, డీఎస్పీ గంగాధర్, అధ్యయన కేంద్రం కౌన్సిలర్లు, సిబ్బంది, సుమారు ఐదు వందల మంది నూతన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృమూర్తి మజీదా కన్నుమూత.. మహమ్మద్ ఆరిఫ్ కుటుంబంలో తీరని విషాదం

- **తెల్లవారుజామున గుండెపోటుతో తుదిశ్వాస..**
- **డీకే ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్‌కు మాతృవియోగం..**
- **కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల్లో విషాదఛాయలు..**
- **లంగర్‌హౌస్ రెనోవా ఆసుపత్రిలో కన్నుమూత..**
- **సోమవారం మధ్యాహ్నం జోహర్ నమాజ్ అనంతరం నమాజ్-ఎ-జనాజా..**
- **చంచల్‌గూడ సుల్తాన్ దేరా కబ్రస్తాన్‌లో ఖననం..**
- **మృతురాలి కోసం ప్రార్థనలు చేయాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా : హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డీకే ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ కుటుంబంలో తీరని దుఃఖం అలుముకుంది. ఆయన తల్లి మాతృమూర్తి మజీదా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు గుండెపోటుతో కన్నుమూశారు. లంగర్‌హౌస్‌లోని రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. మజీదా మరణవార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబానికి ఆప్యాయతను పంచుతూ, అందరినీ అనురాగంతో పలకరించే మాతృమూర్తి ఇక లేరన్న వార్తతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మహమ్మద్ ఆరిఫ్‌కు మాతృవియోగం కలగడంతో సన్నిహితులు, శ్రేయోభిలాషులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

ఆకస్మిక గుండెపోటుతో విషాదం

లంగర్‌హౌస్‌లోని రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మజీదాకు సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. ఈ ఘటనతో ఆమె తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియడంతో ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయారు. తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడే మాతృమూర్తి ఇక తిరిగిరారని తెలిసి బంధువులు, ఆత్మీయులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తల్లి మరణం ప్రతి బిడ్డకు తీరని లోటు కాగా, మహమ్మద్ ఆరిఫ్ కుటుంబానికి ఈ ఘటన మరపురాని విషాదాన్ని మిగిల్చింది.

తల్లి అంటే జీవితానికి భరోసా.. కుటుంబానికి కొండంత అండ

తల్లి అనేది కేవలం ఒక బంధం కాదు. బిడ్డ జీవితానికి తొలి గురువు, తొలి మార్గదర్శి, నిస్వార్థ ప్రేమకు ప్రతిరూపం. బిడ్డ పుట్టిన క్షణం నుంచి తన జీవితంలోని ప్రతి ఆనందాన్ని పిల్లల సంతోషంలోనే వెతుక్కుంటూ, వారి ఎదుగుదల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి తల్లి. కుటుంబంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ధైర్యంగా నిలబడి, అందరినీ ఒకే తాటిపై నడిపించే మాతృమూర్తి పాత్ర వెలకట్టలేనిది. అలాంటి తల్లిని కోల్పోవడం మహమ్మద్ ఆరిఫ్‌కు జీవితాంతం గుర్తుండిపోయే తీరని లోటుగా మిగిలిపోనుంది.

మాతృవియోగంతో కుటుంబంలో విషాదఛాయలు

మజీదా మరణంతో మహమ్మద్ ఆరిఫ్ కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. తల్లితో ఉన్న అనుబంధం, ఆమె అందించిన ప్రేమాభిమానాలు, ఆప్యాయతతో కూడిన పలకరింపులు కుటుంబ సభ్యుల మనసుల్లో ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చాయి. తల్లి భౌతికంగా దూరమైనా ఆమెతో గడిపిన ప్రతి క్షణం, ఆమె చెప్పిన మాటలు, అందించిన ఆశీస్సులు ఎప్పటికీ మరువలేనివని సన్నిహితులు పేర్కొంటున్నారు. కుటుంబానికి అండగా నిలిచిన మాతృమూర్తి మరణం బంధువులు, ఆత్మీయులను సైతం కలచివేసింది.

మహమ్మద్ ఆరిఫ్‌కు పలువురి ప్రగాఢ సానుభూతి

డీకే ఫౌండేషన్ తెలంగాణ అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ తల్లి మజీదా మరణవార్త తెలుసుకున్న పలువురు స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాతృమూర్తిని కోల్పోయిన మహమ్మద్ ఆరిఫ్‌కు, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే శక్తిని అల్లాహ్ ప్రసాదించాలని ప్రార్థిస్తున్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. మజీదా ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు



అల్లాహ్ అపారమైన కరుణ ప్రసాదించాలని దువాలు చేస్తున్నారు.

సోమవారం మధ్యాహ్నం నమాజ్-ఎ-జనాజా

మృతురాలు మజీదా నమాజ్-ఎ-జనాజా నేడు

సోమవారం ఈ నెల 2

మధ్యాహ్నం జోహర్ నమాజ్ అనంతరం ఈదీబజార్‌లోని ఫతే షా నగర్ ప్రాంతంలో ఉన్న మసీదు అబూబకర్ సిద్ధిఖ్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు హాజరై నమాజ్-ఎ-జనాజాలో పాల్గొనాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. జనాజా ప్రార్థనల అనంతరం చంచల్‌గూడలోని సుల్తాన్ దేరా కబ్రస్తాన్‌లో మజీదా భౌతికకాయానికి ఖననం చేయనున్నారు.

దువా-ఎ-మగ్ఫిరత్ చేయాలని మహమ్మద్ ఆరిఫ్ విజ్ఞప్తి

తన తల్లి మజీదా మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న మహమ్మద్ ఆరిఫ్ స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. మృతురాలి కోసం దువా-ఎ-మగ్ఫిరత్ నిర్వహించి, అల్లాహ్ వద్ద ఆమెకు క్షమాభిక్ష, కరుణ ప్రసాదించాలని ప్రార్థించాలని కోరారు. ముఖ్యంగా జోహర్ నమాజ్ అనంతరం నిర్వహించే నమాజ్-ఎ-జనాజాలో పాల్గొని మృతురాలి కోసం ప్రార్థనలు చేయాలని తెలిపారు. ఈ కష్ట సమయంలో తమ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని, ఆత్మీయుల ప్రార్థనలు తమకు ఎంతో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు.

తల్లి ప్రేమకు మరణం లేదు.. జ్ఞాపకాలకు అంతం లేదు

మనిషి జీవితంలో ఎన్నో బంధాలు ఏర్పడతాయి. స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు ఎందరో ఉంటారు. కానీ తల్లి స్థానాన్ని మాత్రం ఎవరూ భర్తీ చేయలేరు. బిడ్డ కష్టంలో ఉన్నప్పుడు ముందుగా స్పందించేది తల్లి హృదయమే. బిడ్డ ఆనందంలో తన ఆనందాన్ని చూసుకునేది తల్లే. కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, తన అవసరాలను పక్కనపెట్టి పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచించే మాతృమూర్తి ప్రేమకు ఎలాంటి కొలమానం ఉండదు. తల్లి భౌతికంగా దూరమైనా ఆమె నేర్పిన జీవిత పాఠాలు, పంచిన అనురాగం, అందించిన ధైర్యం బిడ్డల జీవితాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి. ఆమె పలికిన మాటలు, చూపిన ఆప్యాయత, కుటుంబంతో గడిపిన మధుర క్షణాలు జీవితాంతం మదిలో మెదులుతూనే ఉంటాయి. మజీదా మరణంతో మహమ్మద్ ఆరిఫ్ కుటుంబానికి ఏర్పడిన లోటు పూడ్చలేనిది. ఆమె జ్ఞాపకాలు కుటుంబ సభ్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి.

మాతృమూర్తికి అశ్రునివాళి.. కుటుంబానికి మనోధైర్యం కలగాలి

మజీదా మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. అల్లాహ్ ఆమె జీవితంలో చేసిన మంచి పనులను స్వీకరించి, తప్పులను క్షమించి, జన్నతుల్ ఫిర్దౌస్‌లో ఉన్నత స్థానం ప్రసాదించాలని కోరుతున్నారు. ఆమె సమాధిని నూరుతో నింపి, తన అపారమైన కరుణతో కాపాడాలని దువా చేస్తున్నారు. మాతృమూర్తిని కోల్పోయిన మహమ్మద్ ఆరిఫ్‌తో పాటు కుటుంబ సభ్యులందరికీ ఈ తీరని విషాదాన్ని భరించే శక్తి, సహనం, మనోధైర్యం ప్రసాదించాలని బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ప్రార్థిస్తున్నారు. “తల్లి అంటే ఒక జీవితం.. ఒక నమ్మకం.. ఒక భరోసా. బిడ్డల కోసం తన సంతోషాలను త్యాగం చేసే నిస్వార్థ ప్రేమకు తల్లి ప్రతిరూపం. తల్లి ఒడి దూరమైనా ఆమె ప్రేమ దూరం కాదు. తల్లి స్వరం వినిపించకపోయినా ఆమె జ్ఞాపకాలు ఎప్పటికీ మననును పలకరిస్తూనే ఉంటాయి. మాతృమూర్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె అందించిన ఆశీస్సులు, నేర్పిన విలువలు, పంచిన ప్రేమ తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.” మృతురాలు మజీదా ఆత్మకు అల్లాహ్ జన్నతుల్ ఫిర్దౌస్ ప్రసాదించాలని,ఆమెకు క్షమాభిక్ష కల్పించాలని, కుటుంబ సభ్యులకు సబ్ర్,సహనం, మనోధైర్యం అందించాలని అందరూ ప్రార్థిస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య



జనగామ జిల్లా నవంబర్01 భవిష్యత్ ప్రజాపాలన: లింగాలగణపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గర్వందుల కృష్ణ (28) ఆదివారం వ్యవసాయ బావి వద్ద ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కృష్ణ మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

అక్రమంగా 40 విల్లాల కొనుగోలు

- **ఐపీఎస్-ఐపీఎస్ దంపతుల అవినీతి**
- **రాజస్థాన్‌లో ఏసీబీ దర్యాప్తు**

జైపూర్ : తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ, అక్రమంగా 40 విల్లాలు, కాటేజీలను కొనుగోలు చేసిన ఐఏఎస్-ఐపీఎస్ అధికారుల దంపతులపై రాజస్థాన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఐపీఎస్ అధికారి అయిన



ప్రకాశ మాథూర్‌ను వెయిటింగ్ పోస్టింగ్ ఆర్డర్స్ (ఏపీవో-కొత్త పోస్టింగ్ ఇచ్చే వరకు విధులకు దూరంగా ఉంచడం)లో ఉంచింది. ఐఏఎస్ అధికారి అయిన ఆమె భర్త శిఖర్ అగర్వాల్‌పై కొద్ది రోజుల క్రితమే ఇలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. 40 విల్లాలు, కాటేజీలను అక్రమంగా కొనుగోలు చేసిన ఆరోపణలపై అగర్వాల్‌పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు జరుపుతున్నది. మాథుర్ పేరుపై ఈ 40 విల్లాలు రిజిస్టర్ చేశారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన అధికారులు పరిపాలనా కారణాలతో ఆమెను ఏపీవోకు పంపుతూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పలు కీలక పదవులు నిర్వహించిన అగర్వాల్ తన, తన కుటుంబ సభ్యుల పేర్లపై పలు ఆస్తులకు సంబంధించి అక్రమ లావాదేవీలు జరిపినట్టు అధికారులు గుర్తించారు. ఇతడిని కూడా అక్టోబర్ 28న ఏపీవోకు పంపారు.

మైత్రి గ్రౌండ్‌లో 30 పటాకుల దుకాణాలకే అనుమతి

- **భద్రతా నిబంధనలు పాటించాలి**

ఫైర్ ఆఫీసర్ నాగేందర్

దీపావళి పండుగ సందర్భంగా మైత్రి గ్రౌండ్‌లో పటాకుల విక్రయాలకు 30 దుకాణాలకు మాత్రమే అనుమతి ఇచ్చినట్లు ఫైర్ ఆఫీసర్ నాగేందర్ తెలిపారు. పటాకుల దుకాణాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణ, భద్రతా నిబంధనలపై పలు సూచనలు చేశారు. దుకాణాల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పార్కింగ్ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిబంధనలు



ఉల్లంఘించినా, పార్కింగ్ సమస్యలు తలెత్తినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైలు కిందపడి యువతి సూసైడ్!



జనగాం జిల్లా నవంబర్ 1 భవిష్యత్తు ప్రజాపాలన: రైలు కిందపడి యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జనగామ జిల్లాలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరినగర్ కాలనీకి చెందిన కుంటి శ్రావణి (24) ఆత్మహత్య చేసుకుంది. అనారోగ్య సమస్యలు, వివాహానికి కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో మనస్తాపానికి గురై ఈ ఘటనకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ నమోదుపై జనసేన అవగాహన





హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ నవంబర్ 1: తొర్రూరు పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ చేపట్టిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్లు సైదుల శ్రీనివాస్, కందుల రాజారెడ్డి పలువురు ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు, ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసాచారి, కోటగిరి కుమార్ గౌడ్, భయ్య రఘుపతి, తొర్రూరు పోలీస్ స్టేషన్‌లోని పట్టభద్రులైన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణం కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ



భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలో శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం లో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో సుమారు 5000మంది మాతృమూర్తులతో ఆదివారం నిర్వహించిన భగవద్గీత పారాయణం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. ఆలయ ముఖ్య నిర్వాహకులు రాజు ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీ రఘునందన్ రావుకి ఆలయ అర్చకులు, వేద పండితులచే ఆశీర్వచనాలు పలికింపజేసి, శాలువాతో ఘన సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సిహెచ్ భద్రారెడ్డి, ప్రీతి రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మహిళలు చేసిన భక్తి పారాయణంతో ప్రాంగణం మొత్తం భక్తిమయమైంది.

ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఓట్ బచావో దేశ్ బచావో ర్యాలీలో పాల్గొన్న



రామంతపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడబోయిన గిరిబాబు

ఉప్పల్,నవంబర్ 1(భవిష్యత్ ప్రజా పాలన): ఈరోజు ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగిన ఛలో ఢిల్లీ ఉచూర్ వ్యతిరేక ర్యాలీకి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ లీలా మైదాన్‌లో ఓట్ చోరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఇచ్చిన పిలుపుమేరకు ఢిల్లీ రామ్ లీలా మైదానంకు ర్యాలీగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డితో బయలుదేరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, తవిడబోయిన గిరిబాబు కంటెస్టెడ్ కార్పొరేటర్ రామంతాపూర్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుర్వి మురళి గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సభ్యత్వ నమోదుకు

మల్టిపుల్ అవార్డు హకిం విశ్వప్రసాద్‌కు అందజేత...



నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : లయన్స్ క్లబ్ సభ్యుడు హకీమ్ విశ్వప్రసాద్ కు ప్రతిష్టాత్మక మల్టిపుల్ అవార్డు ను లైన్స్ క్లబ్ మల్టిపుల్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, అమర్నాథ్ రావు చేతుల మీదుగా మల్టిపుల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ శామీర్ పెట్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ నైట్‌లో గత మల్టిపుల్ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి,ప్రస్తుత మల్టిపుల్ చైర్మన్ అమర నాథ రావు,ప్రస్తుత గవర్నర్ సురేష్ జగ్గని ప్రత్యేకంగా నిర్వహించిన లైన్స్ క్లబ్ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ హకీమ్ విశ్వప్రసాద్ స్వీకరించారు.గత సంవత్సరం డిస్ట్రిక్ట్ మెంబర్ షిప్ కోఆర్డినేటర్‌గా పనిచేసిన కాలంలో కొత్తగా కాలంలో కొత్తగా లయన్స్ క్లబ్స్ స్థాపించడం,పాత క్లబ్బులలో నూతన సభ్యులను చేర్పించడంలో చేసిన సేవలు,కృషికిగాను ఈ అవార్డు లభించిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్‌లు రాధాకృష్ణ, చెన్న కిషన్ రెడ్డి, హరినారాయణ్ బట్టడ్‌లు పాల్గొన్నారు. అవార్డు పొందిన విశ్వ ప్రసాద్‌ను అభినందించారు. వారితో పాటు నాగర్‌కర్నూల్ క్లబ్ సభ్యులు కూడా అభినందనలు తెలియచేసారు.అవార్డు అందుకున్న హకీమ్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ ఇరవై సంవత్సరాలుగా సామాజిక, లైన్స్ క్లబ్‌లలో చేసిన సేవలకు గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ రాధాకృష్ణ, చెన్నకేశవరెడ్డి, హరి నారాయణ బట్వాడ్, రాష్ట్రంలోని వివిధ క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో యువతుల జీవితాలతో చెలగాటం.. కుల వివక్ష దాడులు సహించం!



- శాతవురం బాధిత యువతికి న్యాయం చేయాలి
- పాలకుర్తి మండలంలో కుల దురహంకార ఘటనలపై సమగ్ర విచారణ జరపాలి
- పోలీసు యంత్రాంగం రాజకీయ, కుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేయాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య

పాలకుర్తి, నవంబర్ 1: పాలకుర్తి మండలంలో ప్రేమ పేరుతో దళిత, బహుజన యువతులను మోసం చేయడం, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలను వేధించడం, కులం పేరుతో దాడులకు పాల్పడటం వంటి ఘటనలు ఆందోళనకరంగా మారాయని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. శాతవురం గ్రామంలో నాలుగేళ్లపాటు ప్రేమించి వివాహం చేసుకున్న దళిత యువతిని గర్భవతిని చేసి ప్రస్తుతం భర్త ముఖం చాటేయడం అత్యంత బాధాకరమన్నారు. బాధిత యువతికి తక్షణ న్యాయం చేయాలని, ఆమెకు రక్షణ కల్పించి నిందితుడిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి ప్రాంతం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కలిగిన పోరుగడ్డ అని, అలాంటి ప్రాంతంలో నేటికీ కుల వివక్ష, కుల ఆధిపత్యం, సామాజిక అవమానాలు కొనసాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గూడూరు, తొర్రూరు, శాతవురం, కోతులబాధ, బమ్మెర, చెన్నూరు, మంచుప్పుల గ్రామాల్లో వెలుగుచూసిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతిని కులం పేరుతో వదిలించుకోవాలని చూడటం, కుటుంబ సభ్యులు లేదా కులపెద్దల ఒత్తిళ్లకు లొంగి బాధ్యతల నుంచి తప్పించుకోవడం వ్యక్తిగత వ్యవహారంగా చూడలేమన్నారు. ప్రేమ పేరుతో యువతులను వంచించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం రక్షణ కల్పించాలని కోరారు. చెన్నూరు గ్రామంలో బాలికను, ఆమె తల్లిని చెట్టుకు కట్టేసి కళ్లలో కారం చల్లి కొట్టినట్లు వచ్చిన ఆరోపణలు, కోతులబాధలో కులాంతర వివాహం చేసుకున్న యువకుడిపై దాడి, బమ్మెరలో యువకుడి తండ్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కొట్టినట్లు వచ్చిన ఆరోపణలు, మంచుప్పులలో ఎస్సీ యువకులపై దాడి ఘటనలపై అధికారులు సమగ్ర విచారణ జరపాలన్నారు. కులం, రాజకీయ పలుకుబడి ఆధారంగా కాకుండా బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాల్సిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు బాధితులకు అండగా నిలవాల్సింది పోయి కొన్నిచోట్ల రాజీ ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని అన్నారు. దాడులకు పాల్పడిన వారిని కాపాడేందుకు ప్రయత్నించడం, బాధిత కుటుంబాలపై ఒత్తిడి తేవడం, కేసులను నీరుగార్చడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమన్నారు. పోలీసు అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు. కులాంతర వివాహాలు చేసుకునే యువతీ యువకుల రాజ్యాంగబద్ధమైన స్వేచ్ఛను గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. మహిళల సమ్మతి, గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రేమ పేరుతో మోసం చేసినా, కులం పేరుతో వేధించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ డిమాండ్లు:

1. శాతవురం బాధిత యువతికి తక్షణ న్యాయం చేయాలి. ఆమెకు అవసరమైన రక్షణ, న్యాయసహాయం కల్పించాలి.
2. మండలంలో గతంలో జరిగిన కుల వివక్ష, దాడులు, కులాంతర వివాహాలపై వేధింపుల ఘటనలపై సమగ్ర విచారణ జరపాలి.
3. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వర్తించే ఘటనల్లో చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి.
4. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు పోలీసు రక్షణ కల్పించాలి.
5. బాధితులను రాజీల పేరుతో బెదిరించే, ఒత్తిడికి గురిచేసే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.
6. మహిళలు, దళితులు, బహుజనులపై కుల వివక్ష, దాడులను అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

పాలకుర్తి పోరాట వారసత్వం కుల ఆధిపత్యానికి తలొగ్గేది కాదని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగిన చరిత్రకు ప్రతీక అని సాంబయ్య పేర్కొన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బాధిత యువతులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

ముద్విన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌కు ఘనంగా శ్రీకారం..

- దీపావళి వేడుకల్లో క్రికెట్ సందడి..
- క్రీడలతో యువతకు బంగారు భవిష్యత్తు
- గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయాలి..

మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం: గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముద్విన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, టాస్ వేసి ఘనంగా ప్రారంభించారు. పండుగ వేళ గ్రామంలో క్రికెట్ పోటీలకు శ్రీకారం చుట్టడంతో యువతలో ఉత్సాహం నెలకొంది. క్రీడాకారులు, గ్రామస్తుల సందడి మధ్య ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. క్రీడలు యువత జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది యువకులు అద్భుతమైన క్రీడా ప్రతిభ కలిగి ఉన్నప్పటికీ, సరైన వేదికలు, ప్రోత్సాహం, అవకాశాలు లేక తమ ప్రతిభను నిరూపించుకోలేకపోతున్నారని తెలిపారు. అలాంటి యువ క్రీడాకారులకు ముద్విన్ ప్రీమియర్ లీగ్ వంటి టోర్నమెంట్లు మంచి అవకాశంగా నిలుస్తాయని అన్నారు.

గ్రామీణ ప్రతిభకు క్రికెట్ వేదిక

గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతోమంది క్రీడాకారులు తమ ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందని దశరథ్ నాయక్ పేర్కొన్నారు. క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు పోటీతత్వం, నైపుణ్యాలను ప్రదర్శించడంతో పాటు పరస్పర పరిచయాలు, స్నేహభావం పెంపొందించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో క్రీడా వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి యువత నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయి పోటీల్లో రాణించే అవకాశాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు సహకరించాలని దశరథ్ నాయక్ కోరారు. క్రీడా మైదానాల అభివృద్ధి, అవసరమైన సదుపాయాల కల్పనతో పాటు యువ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం ఎంతో అవసరమని తెలిపారు. ముద్విన్ గ్రామ యువత తీసుకున్న ఈ చొరవ మరింతమంది యువకులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌లో పాల్గొనే అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకోవాలని, నిర్వాహకులు పోటీలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్విన్ గ్రామ సర్పంచ్ సంధ్య వెంకటేష్, ఉపసర్పంచ్ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ వినోద్, వార్డు సభ్యులు వెంకటేష్, రమేష్, బీఆర్ఎస్ నాయకులు పొట్టి శీను, గోపాల్, మహేందర్, మహేష్, హరి, రాములు, సురేందర్, క్రికెట్ క్రీడాకారులు, గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కాంగ్రెస్ జైత్రయాత్రలో శంకర్‌పల్లి నాయకులు






- డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రామ్‌లీలా మైదానానికి భారీ ర్యాలీ
- ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓట్ల దొంగతనాన్ని అరికట్టడం, రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ బహిరంగ సభకు హాజరు

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । నవంబర్ 1 । చేవెళ్ల నియోజకవర్గం : ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహించిన భారీ బహిరంగ సభకు శంకర్‌పల్లి మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓట్ల దొంగతనాన్ని అరికట్టడం, రాజ్యాంగాన్ని కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తోందని బొల్లారం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, బొల్లారం వెంకట్ రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పార్థి బాలకృష్ణ, పొడవు శ్రీనివాస్, మోకిల సర్పంచ్ శేఖర్, టంగుటూరు సర్పంచ్, మోకిల పీఏసీఎస్ చైర్మన్ సత్యం, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లికార్జున్, మార్కెట్ డైరెక్టర్లు ప్రశాంత్, భాస్కర్ రెడ్డి, యాదిరెడ్డి,శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి వెత.. ప్రతి రైతుకీ గుండెకోత.. ఎల్‌నినో నుంచి బయటపడేది ఎలానో?!



నైరుతి రుతుపవనాల ఆధారంగా ఏర్పడే వర్షాలు, ఆ వర్షాలను ఒడిసిపట్టుకునే కాలువల మీదే దక్షిణ భారతదేశపు వ్యవసాయం ఆధారపడి ఉంది. కాబట్టి రుతుపవనాలు విఫలం అయితే, మన ఆర్థిక వ్యవస్థ ప్రాణం విలవిల్లాడినట్టే. కాస్త జాగ్రత్తగా గమనిస్తే ఎల్‌నినో కేవలం వ్యవసాయం మీద మాత్రమే ప్రభావం చూపించదు. పెరుగుతున్న వేడి, తగ్గిన వర్షపాతం మన జీవితంలోని మిగతా పార్శ్వాలను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుంది.

ఇంటింటి వెత.. ప్రతి రైతుకీ గుండెకోత.. ఎల్‌నినో నుంచి బయటపడేది ఎలానో?!

కవర్ స్టోరీ

ఓ పదేండ్ల క్రితం ఎల్‌నినో అంటే ఎవరికీ పెద్దగా పరిచయం లేని పదం. మహా అయితే అది ఓ జీకే బిట్, కాదంటే జాగ్రఫీ సబ్జెక్టు. కానీ ఇప్పుడు, అది ఇంటింటి వెత. ప్రతి రైతుకీ గుండెకోత. ఏటా దక్షిణ అమెరికా దగ్గర ఉన్న వేడిగాలులు ఆస్ట్రేలియా వైపుగా, తిరిగి చల్లటి గాలులు దక్షిణ అమెరికా దిశగా మళ్లే ట్రేడ్ విండ్స్ అనే ప్రక్రియ రుతుపవనాలకు కీలకం. ఈ ట్రేడ్ విండ్స్ వల్ల దక్షిణ అమెరికా తీరం చల్లబడుతూ మత్స్యకారులకు మేలు చేస్తుంది. ఇక ఆస్ట్రేలియా చుట్టుపక్కలేమో తేమ నిండిన వేడి, మబ్బులు సృష్టిస్తుంది 'వాకర్ సర్కులేషన్' అని పిలుచుకునే ఈ ప్రక్రియ వల్లే రుతుపవనాలు ఏర్పడతాయి.

వెంకటేశ్వర కాలనీ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు



- **సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణతో కాలనీ రూపురేఖలు మారుస్తాం..**
- **ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యం.. నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గానికి ఘన సన్మానం**

మాజీ 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి-అమరేందర్ రెడ్డి

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా : ఇబ్రహీంపట్నం వెంకటేశ్వర కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని మాజీ 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి-అమరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణతో పాటు అవసరమైన ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుల అభినందన, సన్మాన కార్యక్రమానికి వేముల స్వాతి-అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కే. లక్ష్మణ్ నాయక్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమ్మకంతో బాధ్యతలు స్వీకరించిన కమిటీ కాలనీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక కాలనీ అభివృద్ధి చెందాలంటే ముందుగా అక్కడి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సమకూరాలని అన్నారు. ముఖ్యంగా నాణ్యమైన రహదారులు, సరైన డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటితో చేపట్టే పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలకు సౌకర్యం మెరుగుపడటంతో పాటు వాహనదారులు, పాదచారులు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తే మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని, ప్రజాసేవలో నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా స్థానిక నాయకులు, ప్రజలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులకు ప్రజల సహకారం, కమిటీ చొరవ, అధికారుల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వెంకటేశ్వర కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కే. లక్ష్మణ్ నాయక్‌కు పసుపు పచ్చని పూలమాల వేసి ముఖ్య అతిథి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేముల స్వాతి-అమరేందర్ రెడ్డిని అసోసియేషన్ సభ్యులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు స్థానిక నాయకులు, కాలనీవాసులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యతలు స్వీకరించిన సభ్యులు కాలనీ అభివృద్ధికి తమ ప్రణాళికలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోనున్న చర్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కే. లక్ష్మణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి. లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. నరేష్ నాయక్, ఎస్. సుజీత్, ఆర్. జనార్ధన్, డా. కే. ఆంజనేయులు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎస్. పరమేశ్వర్, జాయింట్ సెక్రటరీలుగా బి. ఆంజనేయులు, ఎం. బాలు నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్. రాజేష్, కే. శంకర్ నాయక్, కే. మోతిలాల్ నాయక్ బాధ్యతలు చేపట్టారు.

సలహాదారులు, కార్యవర్గ సభ్యుల వివరాలు

వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులుగా డి. సైదులు నాయక్, ఆర్. రమేష్, సీహెచ్. పరమేశ్వర్ రెడ్డి, ఎస్. సాయి సందీప్, ఎస్. భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎ. రమేష్, కే. జయప్రకాష్, ఎన్. సత్యనారాయణ, ఎ. సైదులు, జె. సైదులు, ఎం. రాజు బాధ్యతలు స్వీకరించారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..



తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, రహదారులు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఇంటి సమస్యను తమ సమస్యగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. కాలనీలోని ప్రజల అవసరాలను తెలుసుకునేందుకు అందరితో సంప్రదింపులు జరుపుతూ, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటామని, పనులు నాణ్యతతో పూర్తయ్యేలా తగిన పర్యవేక్షణకు కృషి చేస్తామని వెల్లడించారు. కాలనీ ప్రజల మధ్య ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడంతో పాటు అసోసియేషన్‌ను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్తామని తెలిపారు.

ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

కాలనీ అభివృద్ధి అనేది ఒక్క వ్యక్తి లేదా ఒక సంఘం బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే కార్యవర్గం అవసరమని పేర్కొన్నారు. నూతన కమిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, కాలనీలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. రూ.10 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులు వెంకటేశ్వర కాలనీకి ఉపయోగపడేలా ఉండాలని, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం పరస్పర సమన్వయంతో ముందుకు సాగితే కాలనీ అభివృద్ధికి మరింత బాటలు పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పారిశ్రామికాభివృద్ధికి మెరుగైన



- **మౌలిక సదుపాయాలు కీలకం : సీఎస్**

హైదరాబాద్, నవంబర్ 1: పారిశ్రామిక అభివృద్ధికి మెరుగైన మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం కీలకమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం హైతాబాద్ ప్రాంతంలో ఆదివారం సీఎస్ పర్యటించారు. ఈ సందర్భంగా సీటీఆర్ఎల్ఎస్, వెల్‌స్పన్ పరిశ్రమలను సందర్శించి, ఆయా సంస్థల కార్యకలాపాలు, పారిశ్రామిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలు సమీక్షించారు. అనంతరం అకడ నిర్మాణంలో ఉన్న రేడియల్‌రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

'ట్రైగ్' ట్రై కరో.. ఖుషీసే జీవో!



ఏటా ప్రపంచ సంతోషకరమైన దేశాల జాబితాలో డెన్మార్క్ టాప్-3లో ఉంటుంది. ఈ దేశంలో ట్రైగ్ అనే కార్యక్రమం వారిని సంతోషంగా ఉంచుతుంది. భయం, ఆందోళన లేకుండా శరీరాన్ని విశ్రాంతి స్థితికి చేర్చి మనసును ప్రశాంతంగా ఉంచడమే ట్రైగ్. ఈ ట్రైగ్‌ను ట్రై చేసి మనం కూడా ఖుషీగా జీవిద్దాం.

'ట్రైగ్' ట్రై కరో.. ఖుషీసే జీవో!

ఇన్ఫోగ్రాఫిక్

'ట్రైగ్' అనేది డెన్మార్క్ సంస్కృతిలో ఒక భాగం. అక్కడి ప్రజల జీవన విధానాన్ని, సమాజ నిర్మాణాన్ని నడిపించే ఒక శక్తిమంతమైన సాధనం. సాధారణంగా.. 'ట్రైగ్' అంటే సేఫ్ (సురక్షితం) అని అర్థం.

సంతోషానికి చిరునామా

ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన, ప్రశాంతమైన దేశాల జాబితాలో డెన్మార్క్ ఒకటి. ఏటా ప్రకటించే 'వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్'లో టాప్-3లో తప్పకుండా నిలుస్తుంది. అయితే, డెన్మార్క్ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడంలో 'ట్రైగ్' కీలకపాత్ర పోషిస్తుంది. తల్లిదండ్రుల చేతుల్లోని పిల్లలు ఎలాంటి ఆందోళన, అభద్రతాభావం లేకుండా హాయిగా ఉంటారో.. అలాంటి మానసిక ప్రశాంతతను అనుభవించడమే 'ట్రైగ్'. తమదేశంలోని ప్రతి ఒక్కరిలోనూ ఈ భావన పుట్టుకతోనే వస్తుందని డెన్మార్క్‌వాసులు నమ్ముతారు.

సామాజిక బాధ్యత

ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ 'భద్రత'ను వ్యక్తిగత బాధ్యతగా భావిస్తారు. కానీ, డెన్మార్క్‌లో అదొక సామాజిక బాధ్యత. పాఠశాలలు, కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థలు, చివరికి ప్రభుత్వ విధానాలు.. అన్నీ కూడా ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తాయి. ఇక్కడి సమాజంలోని ప్రతి ఒక్కరూ తోటివారికి ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా వ్యవహరిస్తారు. ఒకరిపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించే వాతావరణాన్ని సృష్టిస్తారు. అందుకే.. ఇక్కడ పిల్లల్ని ఒంటరిగా బడికి పంపిస్తారు. కేఫేల బయట చిన్నారులను నిద్రపుచ్చుతారు.

తల్లిని కోల్పోయిన చిన్నారులకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

- **లావణ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం..**
- **మక్త మాదారంలో విషాద ఘటనతో చలించిన ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్..**
- **బాధిత కుటుంబాన్ని పరామర్శించి చిన్నారులకు భరోసా.. ఆపదలో ఉన్న కుటుంబానికి మానవతా హస్తం..**
- **సేవా కార్యక్రమంపై గ్రామస్థుల హర్షం**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, కన్నీటిలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పించడం, కష్టాల్లో ఉన్న చిన్నారులకు చేయూతనివ్వడం కంటే గొప్ప మానవ సేవ మరొకటి లేదని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చాటిచెప్పింది. తల్లిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకుంది. కడ్తాల్ మండల కేంద్రంలోని మక్త మాదారం గ్రామానికి చెందిన లావణ్య కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. తల్లి అకాల మరణంతో చిన్నారులు తీవ్ర విషాదంలో మునిగిపోగా, వారి పరిస్థితి గ్రామస్థులను కలచివేసింది. ఈ హృదయవిదారక ఘటన గురించి తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ట్రస్ట్ తరఫున చిన్నారుల అత్యవసర అవసరాల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

తల్లి లేని లోటు తీర్చలేనిది.. చిన్నారుల పరిస్థితి హృదయవిదారకం

ప్రతి బిడ్డ జీవితంలో తల్లి పాత్ర ఎంతో విలువైనది. చిన్నారులకు అమ్మే ప్రపంచం.. అమ్మే ధైర్యం.. అమ్మే భరోసా. అలాంటి తల్లి అనుకోని విషాదంలో దూరమైతే ఆ పిల్లలు ఎదుర్కొనే మానసిక వేదనను మాటల్లో వర్ణించడం సాధ్యం కాదు. మక్త మాదారం గ్రామానికి చెందిన లావణ్య మరణంతో ఆమె పిల్లలు తల్లిప్రేమకు దూరమయ్యారు. కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటనతో చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లి ఇక లేదన్న వాస్తవం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ పరిస్థితిని తెలుసుకున్న గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేయగా, బాధిత చిన్నారులకు సమాజం అండగా నిలవాలనే అభిప్రాయం వ్యక్తమైంది.

విషాదాన్ని తెలుసుకొని వెంటనే స్పందించిన జర్పుల



దశరథ్ నాయక్

మక్త మాదారం గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన గురించి తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ముందుకొచ్చారు. కుటుంబ సభ్యులను కలిసి జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. తల్లిని కోల్పోయిన చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారికి ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో పిల్లలు ఒంటరివారు కాదని, సమాజంలో మంచి మనసున్న వ్యక్తులు వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చాటుతూ తక్షణమే ఆర్థిక సహాయం అందించారు.

రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత

రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున చిన్నారుల అత్యవసర ఖర్చుల నిమిత్తం రూ.5,000 నగదు సహాయాన్ని జర్పుల దశరథ్ నాయక్ అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి కొంతైనా ఆర్థిక ఊరట కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. చిన్నారులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారిని ఓదార్చి, ధైర్యం చెప్పడం కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. కుటుంబంలో జరిగిన విషాదాన్ని మాటలతో తొలగించలేకపోయినా, ఆప్యాయతతో పలకరించి అండగా నిలవడం ద్వారా చిన్నారుల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు.

ఆర్థిక సాయం మాత్రమే కాదు.. ఆప్యాయతతో కూడిన భరోసా

ఆపదలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడం అంటే కేవలం డబ్బు అందించడం మాత్రమే కాదు. వారి బాధను అర్థం చేసుకోవడం, కష్టకాలంలో వక్కన నిలబడటం, భవిష్యత్తుపై ఆశ కల్పించడం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా తల్లిని కోల్పోయిన చిన్నారులకు సమాజం నుంచి ఆప్యాయత, ఆదరణ, సహకారం అవసరం. ఈ విషయాన్ని గుర్తించి జర్పుల దశరథ్ నాయక్ బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

చిన్నారుల భవిష్యత్తుకు సమాజం అండగా నిలవాలి

తల్లిని కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తు పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వారికి విద్య, ఆరోగ్యం, పోషణ, నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, సేవా సంస్థలు సమన్వయంతో సహకరించాలని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. చిన్నారులు తమ బాల్యాన్ని భయాందోళనల మధ్య కాకుండా భద్రత, ప్రేమ, ఆత్మవిశ్వాసంతో కొనసాగించేలా సమాజం చేయూతనివ్వాలి. వారి చదువు మధ్యలో ఆగిపోకుండా, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగేలా అవసరమైన సహకారం అందించాలి. ఒక్కరోజు అందించే సహాయంతో పాటు దీర్ఘకాలికంగా వారి అవసరాలను గుర్తించి ఆదుకోవడం కూడా ముఖ్యమని పలువురు పేర్కొంటున్నారు.

సేవా గుణానికి గ్రామస్థుల అభినందనలు

రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించిన జర్పుల దశరథ్ నాయక్‌ను మక్త మాదారం గ్రామ ప్రజలు అభినందించారు. కష్టాల్లో ఉన్న కుటుంబం గురించి తెలుసుకున్న వెంటనే స్పందించి, చిన్నారుల బాధను అర్థం చేసుకొని సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే సేవా సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత మంది పేదలు, నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

మానవత్వమే నిజమైన సంపద.. సేవే సమాజానికి బలం

సమాజంలో ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా కుటుంబ పెద్దలను కోల్పోయిన చిన్నారులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయి. అలాంటి సమయంలో ప్రభుత్వ సహాయంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు, సామాజిక సేవకులు ముందుకొచ్చి తమవంతు సహకారం అందించాలి. మనిషికి మనిషి తోడుగా నిలిచినప్పుడే సమాజంలో మానవత్వం బతికుంటుంది. ఒక కుటుంబం కన్నీటిని పూర్తిగా తుడిచివేయలేకపోయినా, ఆ కన్నీటిలో భాగస్వాములై వారికి ధైర్యం చెప్పడం గొప్ప సేవగా నిలుస్తుంది. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అందించిన సహాయం ఈ మానవతా విలువను గుర్తుచేస్తోంది. "సేవ చేయడానికి సంపద కంటే మంచి మనసు ముఖ్యం. ఆపదలో ఉన్న కుటుంబానికి అందించే చిన్న సహాయం కూడా వారి జీవితంలో కొండంత ధైర్యాన్ని నింపుతుంది. కన్నీరు తుడిచే చేయి, కష్టంలో తోడుగా నిలిచే మనసు, భవిష్యత్తుపై భరోసా ఇచ్చే మాట.. ఇవే నిజమైన మానవత్వానికి చిరునామాలు."

కార్యక్రమంలో పలువురు నాయకులు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహ గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొద్దు కృష్ణయ్య, కోట్యా, హనుమ, యాదగిరి, గోపాల్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ చిన్నారులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ అందించిన ఆర్థిక సహాయాన్ని అభినందించారు.

కుర్మేడ్‌లో ఘనంగా రాయల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

- **హాజరైన BRS రాష్ట్ర నాయకులు**
- **చింతపల్లి మండలంలో రియల్ వ్యాపారానికి కొత్త ఊపు**
- **కుర్మేడ్‌లో నూతన కార్యాలయం గ్రామీణ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ కార్యాలయం ఏర్పాటు అభినందనీయం**

కేతావత్ భీల్యా నాయక్

చింతపల్లి / భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్డు: చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీశైలం గారి నూతన రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా BRS పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ హాజరయ్యారు. కార్యాలయానికి విచ్చేసిన



ఆయనకు గ్రామస్తులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయ యజమాని శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కేతావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి రియల్ ఎస్టేట్ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను, రైతులకు, ప్రజలకు సరైన స్థలాల విషయంలో మార్గదర్శకం చేస్తుందని అన్నారు. నూతన కార్యాలయం దినదినాభివృద్ధి చెందాలని, శ్రీశైలం గౌడ్ వ్యాపారంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వివాహ ఆహ్వానం కెసిఆర్



హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ నవంబర్ 1: తన కుమారుని వివాహ వేడుకకు రావాల్సిందిగా కోరుతూ...ఆదివారం ఎర్రవెల్లి నివాసంలో, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ శోభమ్మ దంపతులను కుటుంబ సమేతంగా కలిసి, వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన కేసీఆర్.

కాంగ్రెస్ పార్టీకి బారీ షాక్

కాంగ్రెస్ పార్టీ నుంచి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

- **కరువు వస్తే చేతులెత్తేసిన చేతగాని సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతారు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం**
- **ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం వల్ల వచ్చిన కరువే**
- **కరువు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి**

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద: కరువు వస్తోందని తెలిసినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకుండా, రైతులకు, ప్రజలకు భరోసా కల్పించాల్సిన బాధ్యతను విస్మరించి చేతులెత్తేసిన చేతగాని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతారని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. ఆదివారం అంగడిపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పీఏ పల్లి మండలం నక్కలపెంట తండా కు చెందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని రవీంద్ర కుమార్ గుర్తుచేశారు.కరువు వస్తోంది.. తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురుకాబోతున్నాయని ప్రజలను భయపెట్టడం కోసమేనా రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజలకు భరోసా కల్పించి, వారిని కాపాడేందుకు ఎంతకైనా సిద్ధమని చెప్పేవాడే నిజమైన పాలకుడని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు రావచ్చు.. కానీ వాటిని ఎదుర్కొనే ప్రణాళిక రూపొందించడం, ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆరు నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ ఆరు నెలల్లో కరువు నివారణకు



తీసుకున్న ముందస్తు చర్యలేంటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి, కృష్ణా నదుల్లో నీరు అందుబాటులో ఉన్న సమయంలో ఎందుకు ఎత్తిపోతలేదని, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను ఎందుకు పెంచుకోలేదని ప్రశ్నించారు. వచ్చిన నీటిని వచ్చినట్టుగా ఒడిసిపట్టి తెలంగాణను కరువు బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని నిలదీశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముందస్తు ప్రణాళికలతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి, రైతులకు సాగునీరు అందించేవారని పేర్కొన్నారు. విద్యుత్ కోతలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకునేవారని గుర్తుచేశారు. బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని, విద్యుత్ సంక్షోభం వస్తుందని హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త సమస్య అయితే పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితులు ఎందుకు లేవని, అక్కడ నీటి వనరులు కళకళలాడుతుంటే తెలంగాణలో రిజర్వాయర్లు ఎందుకు వెలవెలబోతున్నాయని ప్రశ్నించారు. కరువు పేరుతో వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేమని ముందుగానే చేతులెత్తేయడం అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడానికి చూపిస్తున్న శ్రద్ధలో కనీసం పావు వంతైనా రైతులకు, ప్రజలకు నీళ్లు అందించడంపై చూపించాలని హితవు పలికారు. కరువు వస్తుందని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోలేని ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఏ విధంగా అండగా నిలుస్తుందని ప్రశ్నించారు.కరువు నివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేని రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత ఏముందని రమావత్ రవీంద్ర కుమార్ ప్రశ్నించారు. పార్టీలో చేరిన వారు ఉప సర్పంచ్ అంగోతు మునియా వార్డు సభ్యులు కేతావత్ హరియా వార్డు సభ్యులు మేగావత్ కిషన్,కేతావత్ మంగ్తా,ముడావత్ బాలా, మేగావత్ హనుము బావాజీ,మేగావత్ కృష్ణ, కేతావత్ సంతోష్,జాతవత్ రాజా,జాతవత్ నాగేష్,కేతావత్ కుమార్,ఆమ్ గోతు రమేష్, ముడావత్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లగురి వల్లపు రెడ్డి,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,రైనబోయిన శ్రీను,ఆడెపు నగేష్,రమావత్ కిషన్,అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,బొడ్డుపల్లి మహేందర్, రమావత్ శ్రీను,రమావత్ దామోదర్, అనిల్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి



- **అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

మన్నె గోవర్ధన్ రెడ్డి

హైదరాబాద్: మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర డివిజన్‌లోని సుగ్దేవ్‌నగర్‌లో అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి (ఎంజీఆర్), డివిజన్ మాజీ కార్పొరేటర్ మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజీఆర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గడువు తక్కువగా ఉన్నందున ప్రతి డివిజన్‌లో నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరూ దరఖాస్తులను వెంటనే సమర్పించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను చట్టసభలో వినిపించేందుకు ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచందర్, శ్రీకాంత్, మూర్తి, సురేష్, శౌరీరాజ్, అష్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఒకటైన, భార్యాభర్తలు...”



- **పాలకుర్తి మండల యంగ్ అండ్ డైనమిక్ ఎస్సై సృజన్ కుమార్ కౌన్సిలింగ్ తో ఒక్కటైన, భార్యా-భర్తలు...**

జనగామ జిల్లా నవంబర్ 01 భవిష్యత్ ప్రజాపాలన: పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన గన్న అరవింద్ – దివ్య దంపతులకు కౌన్సిలింగ్ ఇచ్చిన, ఎస్సై సృజన్ కుమార్... ఇరువురి తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సిలింగ్... ఇప్పటి నుండి కలిసిమెలిసి కాపురం చేస్తామంటూ, ఎస్సైకి, రాతపూర్వకంగా రాసిచ్చిన, గన్న అరవింద్- దివ్య దంపతులు.. ఇరువురి పెద్దమనుషుల సమక్షంలో,, భార్యాభర్తలను ఒక్కటి చేసి కాపురానికి పంపించిన, ఎస్సై సృజన్ కుమార్... భార్యాభర్తలకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి ఒక్కటి చేసి కాపురానికి పంపించిన ఎస్సై సృజన్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన, సిపిఐ ఎంల్ లిబరేషన్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవేల్లి సోమా చందర్, మండల అధికార ప్రతినిధి పశులాది అశోక్, మండల నాయకులు, తదితరులు.

మైసమ్మ పంట లక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రముఖుల ప్రత్యేక పూజలు

- **పాడిపంటలతో పల్లెలు పచ్చగా కళకళలాడాలి..**
- **విస్తారంగా వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలి..**
- **ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి..**
- **మైసిగండి ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి**
- **అమ్మవారిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, ప్రముఖ వ్యాపారవేత్త జాటోత్ కిషన్ నాయక్ తదితరులు**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా: కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో కొలువుదీరిన శ్రీ మైసమ్మ పంట లక్ష్మమ్మ అమ్మవారి ఆలయం భక్తి భావంతో అలరారింది. భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, ప్రముఖ వ్యాపారవేత్త జాటోత్ కిషన్ నాయక్, తెలంగాణ రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుడు లౌడియా గోపాల్ నాయక్, బంజారా భారత్ అడ్వైజర్ రామ్ లాల్ నాయక్ తదితరులు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని గ్రామ ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమం, ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండాలని, రైతులు సాగు చేసిన పంటలు ఏపుగా పెరిగి మంచి దిగుబడులు సాధించాలని ప్రార్థించారు. పాడిపంటలతో ప్రతి గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపశువుల సంపద పెరిగి రైతుల కుటుంబాల్లో ఆర్థిక అభివృద్ధి కలగాలని అమ్మవారిని వేడుకున్నారు.

రైతుల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యం

ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామీణ ప్రాంతాలు బాగుంటాయని, వ్యవసాయం అభివృద్ధి చెందితేనే గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రైతులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పంటలు సాగు చేస్తున్నారని, వారి కష్టానికి తగిన ఫలితం దక్కాలని ఆకాంక్షించారు. సరైన సమయంలో వర్షాలు కురిసి పంటలకు అవసరమైన నీరు అందాలని, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా రైతుల పంటలు సురక్షితంగా చేతికి రావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మైసిగండి గ్రామంతో పాటు కడ్తాల్ మండలంలోని అన్ని గ్రామాలు వ్యవసాయం, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.



గ్రామదేవతల పట్ల భక్తి.. సంప్రదాయాల పరిరక్షణ

మైసమ్మ పంట లక్ష్మమ్మ అమ్మవారిపై స్థానిక ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని, గ్రామదేవతల పట్ల భక్తి మన సంస్కృతి, సంప్రదాయాల్లో అంతర్భాగమని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని సూచించారు. దేవాలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను పెంపొందించే పవిత్ర ప్రదేశాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, గ్రామాల్లో పరస్పర సహకారం, స్నేహభావం కొనసాగాలని ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలి

అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, పిల్లలు విద్యలో రాణించాలని, యువత ఉన్నత స్థాయికి ఎదగాలని, వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మంచి రోజులు రావాలని, ఉపాధి, వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని, గ్రామీణ ప్రాంతాల్లో సంతోషకరమైన వాతావరణం నెలకొనాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, రైతాంగం అభివృద్ధి చెందాలని, పాడిపంటలతో పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ప్రకృతి సంపదను కాపాడుకుంటూ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

మైసిగండి అభివృద్ధికి ఆకాంక్ష

మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రముఖులు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఐక్యత, సామాజిక చైతన్యం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని, రైతుల కష్టాలు తొలగి పంటలతో పల్లెలు సుభిక్షంగా మారాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, ప్రముఖ వ్యాపారవేత్త జాటోత్ కిషన్ నాయక్, తెలంగాణ రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకుడు లౌడియా గోపాల్ నాయక్, బంజారా భారత్ అడ్వైజర్ రామ్ లాల్ నాయక్, భారత్ బంజారా సభ్యులు వెంకు నాయక్, నాగేష్ నాయక్, బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఛలో ఢిల్లీ.. ఓట్ బచావో - దేశ్ బచావో!



- **ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ సమరశంఖం**

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా, ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ‘ఓట్ బచావో- దేశ్ బచావో’ ఉద్యమంలో భాగంగా న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు తన అనుచరులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, ఓటు హక్కు కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

ఆద్యా ఐ కేర్‌ను సందర్శించిన ఎంజీఆర్



- **నూతన సంస్థ విజయవంతం కావాలని ఆకాంక్ష**

హైదరాబాద్: ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర డివిజన్‌లోని నందినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆద్యా ఐ కేర్ (AadyA Eye Care) సంస్థను ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, డివిజన్ మాజీ కార్పొరేటర్ మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులను కలిసి నూతనంగా ప్రారంభించిన కంటి వైద్య సేవల సంస్థ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ అభివృద్ధి చెందాలని కోరుతూ నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఖేలో ఇండియా యువజన క్రీడలకు కళరిపయట్టు క్రీడాకారులకు ఎల్బీ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ

- **19వ జాతీయ ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొనే అవకాశం**

హైదరాబాద్,నవంబర్ 01(భవిష్యత్ ప్రజాపాలన): రానున్న ఖేలో ఇండియా యువజన క్రీడలకు సిద్ధమవుతున్న కళరిపయట్టు క్రీడాకారుల కోసం భారతీయ కళరిపయట్టు సమాఖ్య (ఐకేఎఫ్), తెలంగాణ కళరిపయట్టు సంఘం (కేటీజీ) సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో ఎల్బీ ఇండోర్ స్టేడియంలో ఈ శిబిరం కొనసాగుతోంది. ఈ శిబిరంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి దశలో మరింత కఠినమైన శిక్షణకు ఎంపిక చేయనున్నారు. పోటీలకు అవసరమైన మెళకువలు, సాంకేతిక నైపుణ్యాలు, పోటీ నిబంధనలపై నిపుణులు అవగాహన కల్పిస్తున్నారు. భారతీయ కళరిపయట్టు సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంబు ఆర్. నాయర్, కార్యవర్గ సభ్యులు, సాంకేతిక అధికారి శ్రీజయన్ పి.ఈ. గురుక్కల్, సాంకేతిక అధికారి అంబరీష్ గురుక్కల్‌తో పాటు తెలంగాణ కళరిపయట్టు సంఘం ప్రతినిధులు శిక్షణ ఇస్తున్నారు. ఖేలో ఇండియా క్రీడలతో పాటు నవంబర్ 27, 28, 29 తేదీల్లో కేరళలోని తిరువనంతపురంలో జరగనున్న 19వ జాతీయ కళరిపయట్టు ఛాంపియన్‌షిప్-2026లోనూ పాల్గొనేందుకు క్రీడాకారులకు ఈ శిబిరం



ఉపయోగపడనుంది. సంప్రదాయ భారతీయ యుద్ధకళ అయిన కళరిపయట్టును ప్రోత్సహించడంతో పాటు యువ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడమే ఈ శిక్షణ శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

ఎంపీ వద్దిరాజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అవసరమైన వారందరికి

మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రాధాన్యతనిచ్చారు



హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసేన్ నవంబర్ 1 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో అవసరమైన వారందరికి మెరుగైన వైద్య సేవలందించేందుకు విశేష ప్రాధాన్యతనిచ్చారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కొత్తగా 23 జిల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్, నర్సింగ్ కాలేజీలు నెలకొల్పారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ హాలులో ఆదివారం జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ శాఖ 10వ వార్షిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ సంకల్పం, ప్రోత్సాహంతో హైదరాబాద్ మెడికల్ హబ్‌గా రూపాంతరం చెందిందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా పలు దేశాల నుంచి అవసరమైన వారు మెరుగైన వైద్య సహాయం కోసం హైదరాబాద్ వస్తున్నారని ఆయన వివరించారు. కరోనా మహమ్మారి ప్రబలినప్పుడు డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల ప్రాణాలను కాపాడారని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. మా కుటుంబంలో నా కూతురు గంగాభవాని, పెద్దన్న అల్లుడు వెంకట్, మరికొందరు డాక్టర్లు ఉన్నారని చెప్పారు. హైదరాబాద్, వరంగల్ వెలుపల ఐఎంఏ సదస్సు ఏర్పాటు చేయడం, అసోసియేషన్ కు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కొత్తగూడెం ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయమన్నారు.సదస్సుకు హాజరైన అతిథులను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సదస్సులో పద్మశ్రీ పురస్కార గ్రహీతలు డాక్టర్ బీ.సోమరాజు, డాక్టర్ ఎ.గోపాలకృష్ణ గోఖలే, డాక్టర్ సూర్యప్రకాష్ రావు, అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ మనీష్ కుమార్ జైన్, డాక్టర్ ఈశ్వర్ బీ.పటేల్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రవికాంత్, డాక్టర్ ఓంప్రకాష్ సింగ్, డాక్టర్ చందన్ కుమార్, డాక్టర్ సుజీత్ రెడ్డి, డాక్టర్ కేవీవీఎన్.రాజు, డాక్టర్ దాచేపల్లి సునీల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' భారీ బహిరంగ సభ

- రాహుల్ గాంధీ పిలుపుతో ఢిల్లీకి కదిలిన తెలంగాణ కాంగ్రెస్
- రాంలీలా మైదాన్ సభలో ఢిల్లీ రమేష్
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీలో మహా సభ
- పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ తో కలిసి ఢిల్లీ రమేష్ హాజరు దేశ రాజధానిలో ప్రతిధ్వనించిన 'ఓట్ల చోరీ' నినాదం
- రాంలీలా మైదాన్‌లో ఢిల్లీ రమేష్ సంఘీభావం




న్యూఢిల్లీ / దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్డ: దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఓట్ల చోరీ' నినాదంతో నిర్వహించిన భారీ బహిరంగ సభ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో జరిగిన ఈ సభకు దేశం నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. ఈ భారీ బహిరంగ సభలో తెలంగాణ నుండి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి అజారుద్దీన్, సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తదితర నాయకులతో కలిసి ఢిల్లీ రమేష్‌గారు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత, ప్రజల ఓటు హక్కును కాపాడటమే లక్ష్యంగా ఈ సభ నిర్వహించబడింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ నాయకులు ఈ సభ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఓటు విలువైనదని, ఓట్ల చోరీని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ పోరాటంలో తెలంగాణ కాంగ్రెస్ ముందు వరుసలో ఉంటుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో జరుగుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటాయని తెలిపారు. ఈ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్రం నుండి అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, NSUI నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నా

శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు



హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసేన్ నవంబర్ 1 : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ఎచ్ఎం) ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న డాక్టర్లు,ఎఎన్ఎంలు,నర్సులు 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కనీసం స్పందించకుండా మొద్దు నిద్ర పోతున్నారన్నారు. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో చాలా ఏండ్లుగా పని చేస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న తదితర డిమాండ్లతో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఈనెల 13వతేదీ నుంచి ఆందోళన బాటపట్టారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద వారి ఆందోళన శిబిరాన్ని ఎంపీ రవిచంద్ర ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు, సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం ఖమ్మంలో ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు.ఉద్యోగులు మంగళవారం ఖమ్మంలో తనను కలిసినప్పుడు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఫోన్ చేసి న్యాయమైన వీరి డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ మిషన్ లోని ఉద్యోగులలో ఎక్కువ మంది మహిళలే పని చేస్తున్నారని, రెగ్యులర్ వారి మాదిరిగానే తమకు కూడా జీతంతో కూడిన 8నెలల ప్రసూతి సెలవులు కోరడం న్యాయబద్ధమైనదేనన్నారు.ఈ జాతీయ మిషన్‌లో 60శాతం వాటా కేంద్ర ప్రభుత్వానిది కాగా,40% రాష్ట్రానిదని, వీరికి ఆరోగ్య బీమా కల్పించకపోవడం, ఇఎచ్ఎస్ కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇంక్రిమెంట్లను,8 శాతం లాయాలిటీ బోనస్ తదితర ప్రయోజనాలను కూడా కాంగ్రెస్ సర్కార్ చెల్లించకపోవడం విచారకరమన్నారు.కాంగ్రెస్, బీజేపీలు రెండు కూడా ఢిల్లీ పార్టీలేనని,ఆ నాయకుల తెలంగాణ ప్రయోజనాల గురించి పట్టించుకోరని,మట్టి పనికి కూడా ఇంటి మనుషులే ఉండాలని కేసీఆర్ అంటుంటారని, అది అక్షరాల నిజమన్నారు. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో ఈ మిషన్ ఉద్యోగులు విశేష సేవలందించి ఎంతోమంది ప్రాణాలు కాపాడారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గొప్పగా ప్రకటించడమే తప్ప ఏ మాత్రం కూడా ఆచరణలో చూపడం లేదనడానికి,వీరు ఎదుర్కొంటున్న సమస్యలే నిదర్శనమన్నారు.మహిళల ఓట్లు అడిగే కనీస హక్కు రేవంత్ రెడ్డికి లేదన్నారు.హెల్త్ మిషన్ లో పని చేస్తున్న ఈ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్, కార్డులు, ఆరోగ్య భద్రత లేకపోవడం విచారకరమన్నారు. పంతాలు, పట్టింపులకు పోకుండా మానవీయ కోణంలో సానుకూలంగా స్పందించి ఈ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా రేవంత్ రెడ్డి, రాజనర్సింహలను ఎంపీ రవిచంద్ర కోరారు.లేనిపక్షంలో కేటీఆర్,హరీష్ రావులతో సంప్రదించి వారి సలహా సూచనల మేరకు తాను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జే.పీ.నడ్డాను కలిసి ఎన్ఎచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల గురించి వివరించి పరిష్కరిస్తానని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు.



పట్టభద్రుల ఓటు నమోదు బాధ్యత

- అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి..
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగా రెడ్డి జిల్లా: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఆదివారం వెల్దండ మండలంలోని చౌదర్‌పల్లి, లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాస్ రెడ్డితో పాటు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొని పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో విద్యుత్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించడంతో పాటు రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో కీలక మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని గోలి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, రైతులకు ఇచ్చిన హామీలు, ప్రజలకు కల్పిస్తామన్న భరోసాపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, విద్యావంతుల గొంతుకగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రతినిధులు నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

ఓటు హక్కుతోనే ప్రశ్నించే గొంతుక

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన పట్టభద్రులు నిర్లక్ష్యం చేయకుండా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో పట్టభద్రుల ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువత, విద్యావంతులు రాజకీయ చైతన్యంతో ముందుకు వచ్చి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీలు ఇస్లావత్ నాగులు నాయక్, జంగిలి జ్యోతి నిరంజన్, సింగిల్ విండో డైరెక్టర్ మొక్తల శేఖర్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, బాలక్కయ్య, అంజి నాయక్, సురేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, బీసీ సెల్ అధ్యక్షుడు నర్సింహా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగయ్య, ఉప సర్పంచులు మెండె కొండల్ యాదవ్, బాలయ్య గౌడ్, రాజీవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతయ్య, వార్డు సభ్యులు సునీత ఆనంద్, బాలు, మల్లేష్, గోపాల్, అశోక్, నాయకులు డీలర్ వెంకటయ్య, అంజి మాస్టర్, బాబురావు, భాస్కర్, భరత్, శేఖర్ రెడ్డి, రాజు, ఒగ్గు వెంకటయ్య, నర్సింహా, రాజేందర్, ప్రవీణ్, గిరి, మల్లేష్ సెట్, భీమయ్య, ప్రభాకర్, మహేష్, రామచంద్రయ్య, శ్రీను, పోచయ్య, రాజేందర్ ప్రసాద్, రామదాసు, సాయిలు, నాగయ్య, ఒగ్గు బాలరాజ్, సైదయ్య, దశరత్, రవి, ప్రసాద్, బాలు నాయక్, నగేష్, బర్కం గణేష్, వెంకట్, తరుణ్, కృష్ణ, అర్జున్ భరత్, మధు, రమేష్, శివ, విజయ్ గౌడ్, శేఖర్, జంగయ్య, వెంకటయ్య, రామస్వామి, నిరంజన్, నరయ్యతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హైదరాబాద్ లో 16వ NAREDCO ప్రాపర్టీ షోకు అనూహ్య స్పందన

- ముగింపు వేడుకలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రియల్ ఎస్టేట్ రంగానికి కేంద్రం అండ
- హైదరాబాద్ బ్రాండ్ కు మరింత పెట్టుబడులు : కిషన్ రెడ్డి
- బిల్డర్లు - కొనుగోలుదారుల మధ్య విశ్వసనీయ వారధి NAREDCO : శ్రీధర్ రెడ్డి
- హైదరాబాద్‌లో ఘనంగా ముగిసిన 16వ NAREDCO తెలంగాణ ప్రాపర్టీ షో
- వాలెడిక్టరీ వేడుకలో పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి



హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే 16వ చీూ=జుణజూ తెలంగాణ ప్రాపర్టీ షో హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఘనంగా జరిగి విజయవంతంగా ముగిసింది. వేలాది మంది సందర్శకులు, వందలాది బిల్డర్లు, పెట్టుబడిదారులు పాల్గొన్న ఈ ప్రాపర్టీ షో నగరంలో రియల్ జోష్‌ను మరోసారి చాటింది. ఈ ప్రాపర్టీ షో ముగింపు వేడుక వాలెడిక్టరీ సెరమనీ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ బొగ్గు మరియు గనుల శాఖ కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ నగరానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. శాంతి భద్రతలు, మౌలిక వసతులు, అనుకూల వాతావరణం కారణంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రెరా (RERA) వంటి సంస్కరణల వల్ల రియల్ రంగంలో పారదర్శకత పెరిగిందని, కొనుగోలు దారులకు న్యాయం జరుగుతోందని అన్నారు. NAREDCO వంటి సంస్థ బిల్డర్లకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ రంగాన్ని క్రమబద్ధీకరిస్తోందని కొనియాడారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ మరింత అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

NAREDCO నేతల హాజరు:

ఈ కార్యక్రమంలో NAREDCO తెలంగాణ చాప్టర్ అధ్యక్షులు కె. శ్రీధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కాళీ ప్రసాద్ దామెర, కె. గోపాల కృష్ణ, సెక్రటరీ జనరల్ ఆర్. వెంకటేశ్వర రావు, NAREDCO NextGen అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, GC మెంబర్ అరుణ్ కుమార్ ఆలేటి తదితర ముఖ్య నాయకులు, సభ్యులు, ప్రముఖ బిల్డర్లు, డెవలపర్లు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ షోలో అనేక ప్రముఖ నిర్మాణ సంస్థలు తమ ప్రాజెక్టులను ప్రదర్శించగా, సందర్శకుల నుండి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. 16వ NAREDCO తెలంగాణ ప్రాపర్టీ షో ముగింపు వేడుకలో కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డితో పాటు NAREDCO తెలంగాణ అధ్యక్షులు కె. శ్రీధర్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, ఆర్. వెంకటేశ్వర రావు, అరుణ్ కుమార్ ఆలేటి, కాళీ ప్రసాద్ దామెర, కె. గోపాల కృష్ణ తదితరులు.

శంకర్‌పల్లిలో ఆహార భద్రతపై మళ్లీ ప్రశ్నలు!



- హోటళ్లు, రెస్టారెంట్ల పరిశుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అక్టోబర్ 28న భవిష్యత్ ప్రజాపాలనలో ప్రచురించిన కథనం..
- తాజాగా బ్రుందావన్ ఉడిపి గ్రాండ్‌లో సాంబార్‌లో చీమ కనిపించిందన్న ఆరోపణ
- ఆహారం తీసుకునే ముందు నాణ్యతను గమనించాలి.. అనుమానాలుంటే ప్రశ్నించాలి
- ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టాలి
- సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధ్యతాయుతమైన చర్యలకు కృషి చేయాలి

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । నవంబర్ 1 । చేవెళ్ల నియోజకవర్గం : రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అక్టోబర్ 28న భవిష్యత్ ప్రజాపాలన పత్రికలో కథనం ప్రచురించినప్పటికీ, తాజాగా బ్రుందావన్ ఉడిపి గ్రాండ్ రెస్టారెంట్‌లో సాంబార్‌లో చీమ కనిపించిందన్న ఆరోపణ మరోసారి ఆహార భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. ప్రతిరోజూ హోటళ్లు, రెస్టారెంట్లలో టిఫిన్లు, భోజనాలు చేసే ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు, కుటుంబ సభ్యులు సహా ప్రతి ఆహార ప్రియుడు ఈ విషయాన్ని ఆలోచించాల్సిన అవసరం ఉంది. మనం తినే ఆహారం శుభ్రంగా ఉందా? వడ్డించే పాత్రలు పరిశుభ్రంగా ఉన్నాయా? వంటగదిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలను వినియోగదారులు కూడా గమనించాలి. ఆహారంలో ఏదైనా అనుమానాస్పద పదార్థం కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత హోటల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి. అవసరమైతే ఫిర్యాదుకు సంబంధించిన ఫొటోలు, బిల్లులు వంటి ఆధారాలను భద్రపరచుకుని అధికారులకు తెలియజేయాలి. అక్టోబర్ 28న ప్రచురించిన కథనం అనంతరం ఇలాంటి ఆరోపణ మళ్లీ వెలుగులోకి రావడంతో సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి, సంబంధిత ఆహార భద్రతా విభాగం అధికారులు శంకర్‌పల్లి పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి, ఆహార పదార్థాల తయారీ, నిల్వ, వంటగది పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాలి. బ్రుందావన్ ఉడిపి గ్రాండ్‌కు సంబంధించిన ఆరోపణలపై కూడా వాస్తవాలను నిర్ధారించి, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజలు సురక్షితమైన ఆహారం పొందడం వారి హక్కు కాగా, ఆహార భద్రతా నిబంధనలను పాటించడం హోటల్ నిర్వాహకుల బాధ్యత. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు, అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా సంబంధిత శాఖలు స్పందించి తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నాం.



పాలకుర్తిలో వరుస ఘటనలతో దళిత, బహుజన యువతుల బతుకులు బుగి



- **ప్రేమ ముసుగులో మోసం.. కులం చాటున దాడి!**
- **ప్రేమించి పెళ్లి చేసుకొని.. గర్భవతిని చేసి ముఖం చాటేస్తున్న ఘరానా ప్రేమికులు!**
- **కులాంతర ప్రేమ వివాహాలపై దాడులు.. బాధితులకు అండగా నిలవని వ్యవస్థలు!**
- **ఫిర్యాదులు.. కేసులు.. రాజీలు.. అయినా మారని కుల వివక్ష!**

పాలకుర్తి, నవంబర్ 1: భవిష్యత్ ప్రజాపాలన: ఒకవైపు ప్రేమ పేరుతో పరిచయాలు.. మరోవైపు పెళ్లి చేసుకుంటామనే నమ్మకాలు.. ఇంకోవైపు శారీరక అవసరాలు తీరాక ముఖం చాటేసే మోసాలు! కులాంతర ప్రేమను అంగీకరించలేని కుటుంబాలు, కుల పెద్దల బెదిరింపులు.. బాధితుల పక్షాన నిలబడాల్సిన వ్యవస్థల్లోనూ వివక్షపూరిత వైఖరిపై ఆరోపణలు! వెరసి పాలకుర్తి మండలంలో దళిత, బహుజన యువతుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఒకప్పుడు భూస్వామ్య పెత్తందారీతనానికి, కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలకు వేదికగా నిలిచిన పాలకుర్తి ప్రాంతంలో నేడు కుల వివక్ష కొత్త రూపాల్లో బయటపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రేమ పేరుతో యువతులను వంచించడం నుంచి కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై దాడుల వరకు వరుస ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని ఘటనల్లో పోలీసులను ఆశ్రయించినా బాధితులకు పూర్తిస్థాయి న్యాయం అందుతోందా? కుల పెద్దలు, రాజకీయ నాయకుల జోక్యంతో కేసులు నీరుగారుతున్నాయా? బాధితుల తరపున నిలవాల్సిన ప్రజాప్రతినిధులు మౌనం వహిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమవుతున్నాయి.

నాలుగేళ్ల ప్రేమ.. ఐదు నెలల సంసారం.. ఇప్పుడు అన్యాయం!

మండలంలోని శాతపురం గ్రామంలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఘటన ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. అదే గ్రామానికి చెందిన ఒక కాపు సామాజిక వర్గ యువకుడు, దళిత యువతితో గత నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగించినట్లు సమాచారం. యువతి తనను పూర్తిగా నమ్మిందని, ఇద్దరూ కలిసి హైదరాబాద్‌లో ఐదు నెలల క్రితం వివాహం చేసుకొని ఒకే ఇంట్లో కాపురం పెట్టారని బాధితురాలి కథనం. ఈ క్రమంలో యువతి గర్భవతి అయినట్లు తెలుస్తోంది. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన యువకుడు పండుగ అనంతరం తిరిగి వెళ్దామని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అందుబాటులోకి రాకపోవడంతో యువతి ఆందోళనకు గురైంది. తనను నమ్మించి పెళ్లి చేసుకున్న వ్యక్తి ఇప్పుడు ఎందుకు దూరంగా ఉంటున్నాడో అర్థంకాని పరిస్థితిలో భర్త ఇంటి ముందు న్యాయం కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. నాలుగేళ్ల పరిచయం.. పెళ్లి.. గర్భం.. ఆ తర్వాత నిర్లక్ష్యం! ఒక యువతి జీవితంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు స్థానికంగా చర్చకు దారితీశాయి. ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తిన కుటుంబ సమస్య మాత్రమేనా? లేక కులాంతర వివాహాన్ని అంగీకరించలేని సామాజిక ఒత్తిళ్ల ప్రభావమా? అన్నది తేలాల్సి ఉంది. బాధితురాలికి న్యాయం జరగాలంటే ఆమె వాదనతోపాటు వివాహానికి సంబంధించిన ఆధారాలు, యువకుడి వైఖరి, పోలీసుల స్పందన కూడా వెలుగులోకి రావాలి.

గత ఘటనలు మరవకముందే మరో ఉదంతం!

మండలంలోని గూడూరు గ్రామంలో గతంలో ప్రేమ పేరుతో యువతిని వంచించిన ఘటన తీవ్ర విషాదానికి దారితీసింది. ఆ యువతి ఒక మగబిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కులపెద్దలు, కుటుంబ సభ్యుల ఒత్తిళ్ల మధ్య ఆ యువకుడు భార్యను, కన్నబిడ్డను హత్య చేసినట్లు నమోదైన కేసులో నిందితుడికి రెండు జీవిత ఖైదు శిక్షలు పడినట్లు స్థానికంగా గుర్తుచేసుకుంటున్నారు. ఆ ఘటన సమాజాన్ని కుదిపేసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి కులపెద్దల ఒత్తిడికి తలొగ్గి ఇంతటి దారుణానికి పాల్పడటం కులాధిపత్యం ఎంతటి ప్రమాదకర రూపం దాల్చగలదో తెలియజేసింది. అదే తరహాలో మండలంలోని తొర్రూరు ప్రాంతంలోనూ ప్రేమ పేరుతో మోసపోయినట్లు ఒక దళిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సమాచారం. వరుసగా వెలుగుచూస్తున్న ఈ ఘటనలు యువతుల భద్రత, ప్రేమ సంబంధాల్లో బాధ్యత, కుల వివక్ష వంటి అంశాలపై తీవ్రమైన చర్చకు తావిస్తున్నాయి.

పోరుగడ్డలో మళ్లీ కులం కోరలు!

పాలకుర్తి పేరు వినగానే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర గుర్తుకొస్తుంది. భూస్వామ్య పెత్తందారీతనానికి వ్యతిరేకంగా పేదలు, కూలీలు, సామాన్య ప్రజలు తిరగబడిన గడ్డ ఇది. దొరల దౌర్జన్యాలకు ఎదురు నిలిచి సమానత్వం కోసం పోరాడిన చరిత్ర ఈ ప్రాంతానిది. అలాంటి పోరుగడ్డలోనే నేడు కులం పేరుతో దాడులు, అవమానాలు, వెలివేతలు, ప్రేమ వివాహాలపై వ్యతిరేకత వంటి ఘటనలు చోటుచేసుకోవడం విరుద్ధమైన పరిణామం. గత పదేళ్లుగా మండలంలోని పలు గ్రామాల్లో కుల వివక్షకు సంబంధించిన ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయనే విమర్శలున్నాయి. కోతులబాధ గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన యువకుడు కాపు సామాజిక వర్గానికి చెందిన యువతిని వివాహం చేసుకున్న నేపథ్యంలో అతడిని నమ్మించి గ్రామానికి పిలిపించి దాడి చేసినట్లు ఆరోపణలున్నాయి. బమ్మెర గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయంగా ప్రభావం కలిగిన నాయకుడి అనుచరులుగా చెప్పబడుతున్న కొందరు, ప్రేమ వివాహం చేసుకున్న రజక యువకుడి తండ్రిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వరుసగా మూడు రోజులపాటు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజాసంఘాలు ఆందోళనకు దిగడంతో చివరకు అతడిని విడిచిపెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. చెన్నూరు గ్రామంలో డబ్బులు తీసుకెళ్లిందనే ఆరోపణతో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన బాలికను, ఆమె తల్లిని గ్రామ నడిబొడ్డున చెట్టుకు కట్టేసి, కళ్లలో కారం చల్లి కొట్టినట్లు వెలమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో మహిళలు, బాలికలపై అమానవీయంగా వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. మంచుప్పుల గ్రామంలో ఇటీవల దసరా సందర్భంగా బీసీ యువకులు ఎస్సీ యువకులపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. వేర్వేరు గ్రామాల్లో, వేర్వేరు సందర్భాల్లో జరిగిన ఈ ఘటనలన్నింటిలోనూ ఒక అంశం స్పష్టంగా కనిపిస్తోంది. కులం పేరుతో వ్యక్తుల స్వేచ్ఛను అడ్డుకోవడం, ప్రేమ వివాహాలను వ్యతిరేకించడం, బలహీన వర్గాలపై దౌర్జన్యాలకు పాల్పడటం వంటి ధోరణులు ఇంకా కొనసాగుతున్నాయనే ఆందోళన.

కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారా?

కుల వివక్ష, దాడులు, బెదిరింపులు, ప్రేమ పేరుతో మోసాలకు సంబంధించి బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందినప్పుడు కేసులు నమోదు చేయడం వరకే పరిమితమవుతున్నారా? బాధితులకు రక్షణ కల్పించడం, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బాధితుల ఫిర్యాదుల విషయంలో చట్టప్రకారం వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కుల దాడులు, కులపరమైన అవమానాలు, సామాజిక బహిష్కరణ వంటి అంశాల్లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిబంధనలను అమలు చేయాల్సి ఉంటుంది. బాధితులకు న్యాయసహాయం,రక్షణ, పరిహారం అందించాల్సిన బాధ్యత కూడా అధికార యంత్రాంగంపై ఉంది. కానీ స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం.. రాజకీయ పలుకుబడి, కుల బలం ఉన్నవారి విషయంలో పోలీసులు ఒక రకంగా, బలహీన వర్గాల బాధితుల విషయంలో మరో రకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ ఆరోపణలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

సెటిల్‌మెంట్ల చుట్టూ తిరుగుతున్న న్యాయం!

కుల వివక్ష ఘటనల్లో బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కొన్నిసార్లు రాజీ ప్రయత్నాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. బాధితులకు అండగా నిలవాల్సిన కొందరు నాయకులు రాజకీయ ప్రయోజనాలు, సామాజిక సమీకరణాల దృష్టితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో ఏదైనా ఘటన జరిగినప్పుడు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, బహుజన సంఘాలు రంగంలోకి దిగితేనే కొంత కదలిక వస్తోందని స్థానికుల అభిప్రాయం. మరోవైపు బాధితులకు న్యాయం చేయాల్సిన వ్యవస్థల చుట్టూ కొందరు మధ్యవర్తులు, రాజీ ప్రయత్నాలు చేసే వ్యక్తులు తిరుగుతున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. కేసు నమోదు కాకముందే రాజీ చేయించడం, నమోదైన తర్వాత ఒత్తిళ్లతో వెనక్కి తగ్గించడం, బాధిత కుటుంబాలను భయపెట్టడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటే అవి న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. ముఖ్యంగా మహిళలు, దళితులు, బహుజనులకు సంబంధించిన ఫిర్యాదుల్లో ఇలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

కులం కంటే మనిషి ముఖ్యం కాదా?

ప్రేమించడం నేరం కాదు. కులాంతర వివాహం చేసుకోవడం తప్పు కాదు. ఒక వ్యక్తిని నమ్మించి వివాహం చేసుకొని తర్వాత బాధ్యతల నుంచి తప్పించుకోవడం, కులం పేరుతో బెదిరించడం, దాడులకు పాల్పడటం మాత్రం తీవ్రంగా పరిగణించాల్సిన అంశాలు. ప్రేమ పేరుతో యువతులను వంచించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో పరస్పర సమ్మతితో వివాహం చేసుకున్న యువతీ యువకులకు కుటుంబాల నుంచి, కుల సంఘాల నుంచి, గ్రామాల నుంచి ఎదురయ్యే బెదిరింపుల నుంచి రక్షణ కల్పించాలి. బాధితురాలి గౌరవం, భద్రత, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అధికారులు వ్యవహరించాలి. పాలకుర్తి పోరాట చరిత్ర కేవలం గతాన్ని గుర్తుచేసుకోవడానికి మాత్రమే కాదు. ఆ పోరాట స్ఫూర్తిని నేటి సమాజంలో కుల వివక్షకు వ్యతిరేకంగా నిలబెట్టడానికి కూడా ఉపయోగపడాలి. గూడూరు నుంచి తొర్రూరు వరకు.. శాతపురం నుంచి కోతులబాధ, బమ్మెర, చెన్నూరు, మంచుప్పుల వరకు వెలుగుచూస్తున్న ఘటనలు ఒక్కటే చెబుతున్నాయి. సమాజం ఆధునికత వైపు పరుగులు తీస్తున్నా కుల ఆధిపత్యపు సంకెళ్లు మాత్రం ఇంకా తెగిపోలేదని! అధికారులు ఇప్పటికైనా మేల్కొంటారా? బాధిత యువతులకు న్యాయం జరుగుతుందా? కులం పేరుతో దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక ఫిర్యాదులు, కేసులు, రాజీల మధ్య మరో బాధితురాలి జీవితం బలైపోయే వరకు ఎదురుచూస్తారా? పాలకుర్తి ప్రజలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, దళిత బహుజన సంఘాల నుంచి ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే!.

శంకర్‌పల్లిలో గండు చీమ - బ్రుందావన్ రెస్టారెంట్ నిర్లక్ష్యం?

- **తినుబండారాల్లో నాణ్యతపై వినియోగదారుల ఆందోళన**
- **ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్**





భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 31 । చేవెళ్ల నియోజకవర్గం : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బ్రుందావన్ ఉడిపి గ్రాండ్ రెస్టారెంట్‌లో వడ్డించిన సాంబార్‌లో గండు చీమ కనిపించిందంటూ వచ్చిన సమాచారం ఆహార నాణ్యతపై ఆందోళన కలిగిస్తోంది. వినియోగదారుడు తీసుకున్న టిఫిన్‌లోని సాంబార్‌లో చీమ కనిపించడంతో రెస్టారెంట్‌లో ఆహార పదార్థాల తయారీ, పరిశుభ్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "నీవు ఎవరూ నన్ను అడగడానికి? చీమ వస్తే ఏమైంది?" అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్లు ప్రచురితమైన కథనంలో పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించాలని, ఆహార పదార్థాల నాణ్యత, వంటగది పరిశుభ్రతను పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారుల నిర్ధారణ తెలియాల్సి ఉంది.

మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి అని మహిళలను కోరిన

మల్లారెడ్డి హెల్త్ సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ సి. హెచ్. ప్రీతిరెడ్డి

భవిష్యత్ ప్రజాపాలన, ప్రతినిధి, శేరిలింగంపల్లి : 5000 మందితో భగవద్గీత పారాయణం కార్యక్రమం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం భారతీ నగర్ డివిజన్ పరిధిలో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల నిర్వాహకుల పిలుపుమేరకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తోపాటు మల్లారెడ్డి గ్రూప్ హెల్త్ సిటీ , విశ్వ విద్యయపీఠ్ చైర్మన్ డాక్టర్ సి.హెచ్. భద్రారెడ్డి ,వారి సతీమణి మల్లారెడ్డి గ్రూప్ హెల్త్ సిటీ వైస్ చైర్మన్ డాక్టర్. ప్రీతి రెడ్డి, దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావుకి, భద్రారెడ్డి ,ప్రీతి రెడ్డి పుణ్య దంపతులకు వేద పండితుల చే స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందింపజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్.ప్రీతి రెడ్డి మాట్లాడుతూ మహిళలు అందరూ భక్తితో భగవద్గీత పారాయణం చేస్తున్నారని అన్నారు. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని మహిళలను కోరారు. మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఒక డాక్టర్ గా చెబుతున్నానని అన్నారు. శ్రీ రామ రామ రామేతి, రమే రమ మనోరమ భక్తి పాటను పాడి మహిళల చే పాడించారు. భక్తి తో భగవద్గీత పారాయణం చేస్తున్న మహిళల మధ్య కూర్చొని భగవద్గీత పారాయణం చేశారు డాక్టర్ ప్రీతి రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ భగవంతుని ప్రసాదమైన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు కమిటీ సభ్యులు. ఈ భగవద్గీత పారాయణంలో అశోక్ నగర్ ప్రాంతంలో ఉన్న కాకతీయ నగర్ కి చెందిన గిరిబాబు, మాధురి దంపతుల కుమార్తె హిమశ్రీ (భారతీయ విద్య భవన్స్‌లో ఆరో తరగతి చదువుతున్న)తో భగవద్గీత పారాయణం సంబంధించిన ముఖ్య భక్తి సందేశాన్ని చిన్నారి చే వినిపించారు. హిమశ్రీ ని ఎంపీ రఘునందనరావు తో పాటు డాక్టర్.ప్రీతీ రెడ్డి దంపతులు ఆశీర్వదించారు.





సర్కార్ అసమర్థతోనే గడ్డుకాలం

- **ఎల్ నినో పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం**
- **నవాబ్‌పేట, మిడ్జిల్‌ను కరువు మండలాలుగా ప్రకటించాలి**
- **మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి**
- **ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కరువు**



మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవాబ్‌పేట, నవంబర్ 1 : పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే రైతులకు ఈ దుస్థితి వచ్చేదా? అని మాజీ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ సీ లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం అమ్మాపూర్ శివారులో ఎండిపోయిన వరి పంటను మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.పంటలు ఎండిపోవడంతో రైతు దంపతులు నిర్మలమ్మ, బాలయ్య కన్నీరు పెట్టుకోగా వారిని ఓదార్చారు. దాదాపుగా రూ.రెండు లక్షలు అప్పు తెచ్చి 8ఎకరాలు సాగు చేశామని, అందులో 4 ఎకరాలు ఎండిపోయిందని, మిగతా 4 ఎకరాలు కూడా ఎండుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగానే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేతగాని తనాన్ని ఎల్ నినోపై నెడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గతంలోనే 90 శాతం పూర్తి చేయడం జరిగిందని, మరో 10 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి రిజర్వాయర్లు నింపితే ఎకరం పంట కూడా ఎండిపోయేది కాదని అన్నారు. పాలమూరు ప్రాజెక్టులో 70 టీఎంసీల నీరు నిల్వ చేసుకొని రైతుల పొలాలకు అందించేందుకు అవకాశం ఉన్నా.. ఈ చేతగాని ప్రభుత్వం పనులు చేపట్టకపోవడంతో రైతులకు నీరందక, కరెంట్ ఇవ్వకుండా పంటలను ఎండబెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు రైతు భరోసా, రైతు బీమా కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. జిల్లాలోని నవాబ్‌పేట, మిడ్జిల్ మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. విద్యుత్తు సమస్యతోనే సగం పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. రైతులకు వెంటనే పరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రామంతాపూర్ డివిజన్‌లో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

- **పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు**

ఉప్పల్,నవంబర్ 01(భవిష్యత్తు ప్రజాపాలన): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు రామంతాపూర్ డివిజన్ ,గాంధీనగర్ జనప్రియ అపార్ట్మెంట్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పట్టభద్రులందరు ఫారం -18 ద్వార తమ ఓటు నమోదు చేసుకొని రాబోయే మహబూబ్ నగర్ - రంగారెడ్డి -హైద్రాబాద్ పట్టభద్రుల ఎన్నికలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమం బిఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భక్తుల సౌకర్యమే లక్ష్యంగా ఆలయ అభివృద్ధికి భారీ విరాళం

- **ముద్విన్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం..**
- **రేకుల షెడ్ నిర్మాణానికి చెక్కు అందజేత..**
- **గ్రామస్తుల విజ్ఞప్తికి తక్షణ స్పందన..**
- **ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉదారత**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగా రెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ : దేవాలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మాణం చేపట్టేందుకు రెండు లక్షల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ముద్విన్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు ఆలయ అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్ లేకపోవడంతో ఎండ, వర్షాల సమయంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిత్యం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు పండుగలు, పర్వదినాలు, ప్రత్యేక పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తారని వివరించారు. అలాంటి సందర్భాల్లో భక్తులు నిలబడేందుకు, విశ్రాంతి తీసుకునేందుకు తగిన నీడ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్ నిర్మాణం చేపడితే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని వివరించారు. ఈ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందన.. రూ.2 లక్షల చెక్కు అందజేత



ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించారు. భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మాణానికి తన వంతు సహకారంగా రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు రెండు లక్షల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన వసతుల కల్పన కోసం ఈ సహాయం వినియోగపడుతుందని తెలిపారు. గ్రామస్తులు కోరిన వెంటనే ఆర్థిక సహాయం అందించడంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం చేపట్టిన ఈ సహకారం భక్తులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవిలో ఎండ తీవ్రత నుంచి, వర్షాకాలంలో వర్షం నుంచి రక్షణ కల్పించేలా రేకుల షెడ్ నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు.

దేవాలయాల అభివృద్ధి సామాజిక బాధ్యత

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు ప్రజల విశ్వాసానికి, ఆధ్యాత్మిక జీవనానికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేవాలయాలు కేవలం పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలు మాత్రమే కాకుండా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, భక్తి భావాలను పెంపొందించే పవిత్ర స్థలాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించడంలో దేవాలయాల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వివరించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ముద్విన్ గ్రామస్తులు ఆలయ అభివృద్ధి కోసం తనను సంప్రదించి రేకుల షెడ్ నిర్మాణానికి సహాయం కోరడం సంతోషంగా ఉందన్నారు.

భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం

ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రేకుల షెడ్ నిర్మాణం ఎంతో అవసరమని తెలిపారు. ఆలయానికి ప్రతిరోజూ భక్తులు వస్తుంటారని, ప్రత్యేక పూజలు, పండుగలు, పర్వదినాల సందర్భంగా భక్తుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాల్లో భక్తులకు నీడ సౌకర్యం కల్పించేందుకు రేకుల షెడ్ నిర్మాణం ఎంతో అవసరమని వివరించారు. ఈ విషయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అందించిన ఈ సహాయం చిరస్మరణీయమని, రేకుల షెడ్ నిర్మాణం పూర్తయితే ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

సేవా కార్యక్రమాలకు గ్రామస్తుల ప్రశంసలు

గ్రామస్తులు మాట్లాడుతూ.. ముద్విన్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వారి విజ్ఞప్తికి స్పందించి ఆలయ అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు అందించడం అభినందనీయమని తెలిపారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా ప్రజల ఆధ్యాత్మిక అవసరాలకు సంబంధించిన దేవాలయాల అభివృద్ధి కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఇలాంటి సహకారాలు అందడం వల్ల గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు స్ఫూర్తి లభిస్తుందని తెలిపారు. భక్తులకు నీడ సౌకర్యం కల్పించే రేకుల షెడ్ నిర్మాణం ద్వారా నిత్యం ఆలయానికి వచ్చే భక్తులతో పాటు ప్రత్యేక పూజలు, పర్వదినాల సమయంలో వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఐక్యతతో ఆలయ అభివృద్ధికి ముందడుగు

గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు సమష్టిగా కృషి చేయడం అవసరమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టే నిర్మాణ పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ముద్విన్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి అందించిన రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం రేకుల షెడ్ నిర్మాణానికి దోహదపడనుండటంతో గ్రామంలో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొగాకు సంధ్య వెంకటేష్, వార్డు సభ్యులు ఈర్లపల్లి మల్లేష్, రాశిక శ్రీను, మంకాల శ్రీను, సంధూరి కృష్ణ, సీనియర్ నాయకులు కావటి జంగయ్య యాదవ్, జంగం శ్రీను, పొగాకు వినోద్, నక్కపోతు మధు, ఏదుల వెంకటేష్, సురేష్, సైదులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి అని మహిళలను కోరిన మల్లారెడ్డి హెల్త్ సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ సి . హెచ్. ప్రీతిరెడ్డి



భవిష్యత్ ప్రజాపాలన, ప్రతినిధి, శేరిలింగంపల్లి: 5000 మందితో భగవద్గీత పారాయణం కార్యక్రమం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పటాన్చెరు నియోజకవర్గం భారతీ నగర్ డివిజన్ పరిధిలో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆది వారం ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల నిర్వాహకుల పిలుపుమేరకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతోపాటు మల్లారెడ్డి గ్రూప్ హెల్త్ సిటీ, విశ్వ విద్యయపీఠ్ చైర్మన్ డాక్టర్ సి.హెచ్. భద్రారెడ్డి, వారి సతీమణి మల్లారెడ్డి గ్రూప్ హెల్త్సిటీ వైస్ చైర్మన్ డాక్టర్. ప్రీతిరెడ్డి, దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నఎంపీ రఘునందన్ రావుకి, భద్రారెడ్డి, ప్రీతి రెడ్డి పుణ్య దంపతులకు వేద పండితుల చే స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందింపజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్. ప్రీతి రెడ్డి మాట్లాడుతూ మహిళలు అందరూ భక్తితో భగవద్గీత పారాయణ.

మాజీ ఎంపీటీసీ చెరిపల్లి కైలాసం దశదిన కార్యక్రమం



- **కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీకి ఘన నివాళి**
- **దశదిన కార్యక్రమంలో పాల్గొన్న BRS నేత రమేష్ నాయక్**

కొండమల్లేపల్లి / దేవరకొండ, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య: కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీ, ప్రముఖులు చెరిపల్లి కైలాసం గారి దశదిన కార్యక్రమం ఈ రోజు వారి స్వగృహంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి BRS పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ గారు హాజరై, దివంగత కైలాసం గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీగా చెరిపల్లి కైలాసం గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ దశదిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, BRS నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాణిజ్య సిలిండర్‌పై రూ.10 పెంపు.. వరుసగా మూడో నెల వడ్డింపు

- **దీపావళి ముంగిట కేంద్రం వాత**



న్యూఢిల్లీ, నవంబర్ 1 : దీపావళి ముంగిన కేంద్రం ప్రజలపై మరో పిడుగు వేసింది. ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధర మరోసారి పెంచింది. నవంబర్ 1 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.10 పెంచడంతో దాని ధర రూ.2,820కు చేరుకుంది. వాణిజ్య సిలిండర్ ధరను ప్రభుత్వం వరుసగా మూడో నెల కూడా పెంచింది. అలాగే విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధర కూడా లీటర్‌కు రూ.1.37 పెరిగినట్టు చమురు కంపెనీలు తెలిపాయి. వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలు జూలై, ఆగస్టులలో తగ్గగా, సెప్టెంబర్‌లో రూ.9.50, అక్టోబర్‌లో రూ.62.50, ఇప్పుడు రూ.10 పెరిగింది. ఫిబ్రవరి, జూన్‌ల మధ్య దీని ధర ఏకంగా రూ.1,373 పెరిగింది. దీంతో అప్పటివరకు రూ.1,740 ఉన్న సిలిండర్ ధర అమాంతం 3,113.50కు చేరుకుంది. తర్వాత జూలై, ఆగస్టులలో వీటి ధర కొద్దిగా తగ్గింది.

మణికొండకు మున్సిపల్ కార్యాలయం



- **నేటి నుంచి స్థానికంగానే పౌర సేవలు**
- **ప్రజలకు తప్పనున్న దూర ప్రయాణం..**
- **సమస్యల పరిష్కారానికి మరింత వెసులుబాటు**

మణికొండ: మణికొండ మున్సిపల్ కార్యాలయం నవంబర్ 2 నుంచి మణికొండలో అందుబాటులోకి రానుంది. కార్యాలయం స్థానికంగా ఏర్పాటు కావడంతో పరిసర ప్రాంత ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత చేరువ కానున్నాయి. ఇప్పటివరకు వివిధ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రజలకు ఈ నిర్ణయంతో ఇబ్బందులు తగ్గనున్నాయి. ఇంటి పన్నులు, నీటి పన్నుల చెల్లింపులు, ఇతర మున్సిపల్ సేవలను సులభంగా పొందేందుకు అవకాశం కలగనుంది. రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీరు, పారిశుధ్యం తదితర సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కూడా మార్గం సుగమం కానుంది. కార్యాలయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు, అధికారులకు మధ్య సమన్వయం పెరిగి స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. మున్సిపల్ కార్యాలయం మణికొండకు తరలిరావడం స్థానిక పాలనను ప్రజలకు చేరువ చేసే కీలక పరిణామంగా నిలవనుంది.

కాళేశ్వరాన్ని పండబెట్టి రైతులను ముంచిన రేవంత్


- **కాంగ్రెస్ సర్కార్ వల్లే రాష్ట్రంలో కరువు**

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 1: కాంగ్రెస్ సర్కార్ వల్లే రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. మూడేండ్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెపల్లిలో మోటర్లు ఆన్ చేయకుండా, నీళ్లు ఎత్తిపోయకపోవడంతో నేడు కరువు ఛాయలు అలుముకున్నాయని విమర్శించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి గుగులోత్ రామస్వామి నాయక్‌తో కలిసి గండ్ర ప్రారంభించారు. అనంతరం అక్కడే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతో రాష్ట్రంలో బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

'రాప్తాడు' ఉన్మాదిపై 6 రౌండ్ల కాల్పులు



- **హేమంత్‌ను దవాఖానలో చేర్చిన పోలీసులు**

హైదరాబాద్, నవంబర్ 1 : అనంతపురం జిల్లా రాప్తాడు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న బాలికపై శనివారం ఎలక్ట్రిక్ రంపంతో విచక్షణారహితంగా దాడి చేసిన ఉన్మాది హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. నిందితుడు ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నట్టు సమాచారం అందడంతో అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించామని, ఈక్రమంలో పారిపోయేందుకు ప్రయత్నించిన హేమంత్‌పై 6 రౌండ్లు కాల్పులు జరిపామని పోలీసులు వెల్లడించారు.కాల్పుల్లో గాయపడిన నిందితుడిని దవాఖానలో చేర్పించినట్టు తెలిపారు. కాగా, హేమంత్ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధిత బాలిక ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నది.

మాటల మలుపు జీవితంలో గెలుపు

మానవునికి ఉన్నగొప్పవరం మాట
మాట తూటా కంటె గొప్పది
మాట మనసులను కలిపే బాట
మాట ఆత్మీయతకు అనురాగాలకు
బంధాలకు అనుబంధాలకు వారధి

నోటి నుండి వచ్చే మాట
సరికొత్త ఆలోచనలకు బాట
మనసును మేల్కొలిపే శ్వాస
బతుకును నడిపించే ఆశ
ఒక్క చిన్న సానుకూల మాట
మార్చగలదు మనిషి తలరాత
కోపంతో అనే కఠినమైన మాట
కూర్చగలదు గుండెల్లో తీరని లోటు

ఆలోచనలకు రెక్కలు తొడిగేది మాటే
జీవితాన్ని మలుపులు తిప్పేది మాటే
విజయ శిఖరాలకు చేర్చేది మాటే
నీ మాటే నీ సైన్యం
మంచి మాటలతో ఇతరుల
హృదయాలను గెలువవచ్చు

మాటలు పదునైనవి జాగ్రత్తగా
వాడాలి
మాటలు బలమైనవి సున్నితంగా
వాడాలి
మాటలు ఖరీదైనవి పొదుపుగా
వాడాలి
మంచి మాటల మల్లెలతో
మానవీయతను చాటుదాం
మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం

సద్భావనతో కూడిన మాటలు పలుకుదాం
సరి కొత్త ఆలోచనల జగత్తును నిర్మిద్దాం
మాట ప్రభావం గురించి మహాత్మా
గాంధీ చెప్పిన వ్యాఖ్యాన్ని
స్ఫూర్తిగా తీసుకుందాం.

మీ ఆలోచనలు మీ మాటలుగా
మారుతాయిమీ మాటలు
మీచర్యలుగా మారుతాయి.
మీ చర్యలే మీ అలవాట్లుగా
మీ అలవాట్లే మీ నైజంగా (మీ
క్యారెక్టర్) మీ నైజమే
మీ గమ్యంగా మారుతుంది.
మహాత్మా గాంధీ

మంచి మాటలు ఆలోచనలు
ప్రపంచాన్ని మార్చే శక్తిని కలిగి
ఉంటాయి. మీ ఆలోచనలను
ఉన్నతంగా ఉంచండి. అవి
మీ మాటలను మీ భవిష్యత్తును
మలుపు తిప్పుతాయి
డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం.

మంచి మాటలతో మంచి
ఆలోచనలతో మంచి పనులు
చేద్దాం
మాటల మలుపుతో
జీవితంలో గెలుపును
సాధిద్దాం
మాట మన నమ్మకాన్ని
బలోపేతం చేస్తుంది
ధైర్యంతో కృతజ్ఞతాభావంతో
సానుకూల దృక్పథంతో పనిని
ప్రారంభిద్దాం ప్రగతి శీల
సమాజాన్ని నిర్మిద్దాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్ జస్టిస్
కుమారయ్య లా కాలేజ్
కరీంనగర్ రచయిత ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
హైదరాబాద్ 9440245771



ఇద్దరు ఈఆర్వోలపై సస్పెన్షన్ వేటు



- **పిలిభిత్ ఓటర్ల జాబితాలో అక్రమాలపై ఈసీ చర్యలు**

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటుచేసుకొన్నాయన్న ఆరోపణల విషయంలో ఇద్దరు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను(ఈఆర్వో) సస్పెండ్ చేయాలని భారత ఎన్నికల సంఘం యూపీ ముఖ్య ఎన్నికల అధికారిని గత నెల 31న ఆదేశించింది.



3 వేల మంది న్యాయ సలహాదారులా.. స్వచ్ఛంద ఉద్యమం చేపట్టనున్న ధనుష్

తమిళనాడు రాజకీయాల గురించి ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. ఇటీవలే సొంతంగా పార్టీ ప్రారంభించి అఖండమైన మేజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు విజయ్ దళపతి. ఇప్పుడు ఆయన దారిలో మరో హీరో ధనుష్ సైతం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో త్వరలోనే రాజకీయ ప్రవేశం చేయనున్నారనే ప్రచారం తమిళనాడు సినీ వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ విషయం పై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ నెట్టింట మాత్రం రోజుకో వార్త హల్చల్ చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా మరో న్యూస్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం ధనుష్ అభిమాన సంఘాన్ని స్వచ్ఛంద సంస్థగా మార్చి రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది న్యాయసలహాదారులను నియమించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆన స్వచ్ఛంద సంస్థ 234 నియోజకవర్గాల కోసం ఏసీ సౌకర్యాలతో కూడిన ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రచారం జరుగుతుంది.అభిమాన సంఘం ఒక స్వచ్ఛంద సంస్థగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో, రాజకీయ మార్గంలో భవిష్యత్తులో తలెత్తే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానికి ఈ న్యాయ సలహాదారులను నియమించనున్నట్లు సమాచారం. మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ వీరిని నియమిస్తే, ప్రతి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో న్యాయ సలహాదారులు అందుబాటులో ఉంటారని అంటున్నారు. భవిష్యత్తులో ధనుష్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహకులపై ఉన్న కేసులను పరిష్కరించడంలో, నిరసనల సమయంలో తలెత్తే చట్టపరమైన సమస్యలలో, స్థానిక సమస్యలలో వారు సహాయపడవచ్చని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల, ధనుష్ స్వచ్ఛంద సంస్థ వరుసగా అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా, అక్టోబర్ 15, 2026న, ఫ్యాన్ క్లబ్‌ను స్వచ్ఛంద సంస్థగా మార్చి, ఒక జెండా , లోగోను ఆవిష్కరించారు.ని తర్వాత, అక్టోబర్ 18, 2026న జరిగిన మహిళా బృంద నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న 3,000 మందికి పైగా మహిళా నిర్వాహకులకు ఒక్కొక్కరికి 20 గ్రాముల వెండి దీపాన్ని బహూకరించారు. దీని తర్వాత, జనవరి 2027 నుండి మొత్తం 234 నియోజకవర్గాలలో 10వ, ప్లస్ 2 విద్యార్థుల కోసం ఏసీ సౌకర్యాలతో ఉచిత ట్యూషన్ కేంద్రాలను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా, ఆయన ఢిల్లీలోని ప్రముఖులను కలిశారని, కొత్త పార్టీకి పేరు నమోదు చేశారని వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిలో ఏదీ అధికారికంగా ధృవీకరించబడలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్, రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ముందు, తన అభిమాన సంఘాలను 'విజయ్ మక్కల్ ఉద్యమం'గా మార్చి ప్రతి జిల్లాలో సంక్షేమ సహాయం అందించారు. ఆ తర్వాత, ఆయన పార్టీని ప్రారంభించి, తాను పోటీ చేసిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ధనుష్ కూడా అభిమాన సంఘాన్ని ఒక ఉద్యమంగా మార్చడం, నియోజకవర్గాల వారీగా నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం, ప్రజా సంక్షేమ పనుల్లో నిమగ్నమవడం వంటి అదే మార్గాన్ని అనుసరించడం ప్రారంభించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తన రాజకీయ ప్రవేశంపై ధనుష్ ఇప్పటివరకు స్పందించలేదు.



11 సినిమాలతో మొదలై.. స్పెషల్ సాంగ్స్‌తో సెన్సేషన్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకునే హీరోయిన్లు కొందరైతే.. గ్లామర్‌తో పాటు స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకునే భామలు మరికొందరు. ముఖ్యంగా ఒకప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ఐటమ్ సాంగ్స్‌తో ప్రేక్షకులకు మరింత దగ్గరైన నటీమణులు చాలామంది ఉన్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా ఒకరు. సినిమాల కంటే ప్రత్యేక పాటలు, గ్లామరస్ లుక్స్, సోషల్ మీడియా పోస్టులతో ఎక్కువగా వైరల్ అవుతుంది. ఊర్వశి రౌటేలా పేరు వినగానే చాలామందికి గుర్తొచ్చేది ఆమె గ్లామరస్ లుక్స్. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ, అందాల పోటీల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది.చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న సమయంలోనే ప్రత్యేక పాటల్లో కనిపించడం ప్రారంభించింది. హసీనో కా దీవానా, బాస్ పార్టీ, వైల్డ్ సాలా, కల్ట్ మామా వంటి పాటల్లో తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సౌత్ ఇండియన్ సినిమాల్లో చేసిన స్పెషల్ అపియరెన్స్‌లు ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు కూడా ఊర్వశి సుపరిచితమే. వాల్తేరు వీరయ్య సినిమాలో బాస్ పార్టీ పాటతో పాటు ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో ప్రత్యేక పాటలు, పాత్రల్లో కనిపించింది. బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలోనూ కీలక పాత్ర పోషించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఊర్వశి కెరీర్‌ను గమనిస్తే ఆమె కేవలం ఐటమ్ సాంగ్స్‌కే పరిమితం కాలేదని తెలుస్తుంది. జేఎన్‌యూ: జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ,




రామ్ చరణ్, సుకుమార్ సినిమా ముహూర్తం ఫిక్స్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సక్సెస్ ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ '=జ 17' (వర్కింగ్ టైటిల్). ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో ఆసక్తి తారాస్థాయికి చేరింది. అంతేకాదు కొన్ని రోజులుగా ఈ మూవీకి సంబంధించి ఎన్నో విషయాలు అటు ఫిల్మ్ వర్గాల్లో, ఇటు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. మరుసటి రోజు నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు టాక్.కాగా, సినిమా పూజా కార్యక్రమానికి కొన్ని గంటల ముందు దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతూ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతోంది. "సుక్కు భార్యగా ఈ ప్రాజెక్ట్ విషయంలో నేను ఎంతగానో గర్వపడుతున్నాను. ఆయన ఈ స్క్రిప్ట్ కోసం పడ్డ కష్టం, వెచ్చించిన సమయం నాకు తెలుసు. అందరికీ ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం చాలా ప్రత్యేకమైన విషయం. ఈ ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలనుకుంటున్నాను" అంటూ తబిత తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. అంతేకాకుండా రామ్ చరణ్, సుకుమార్‌లకు ఎలివేషన్ ఇస్తూ ఆమె షేర్ చేసిన వీడియోకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ యాడ్ చేయడం విశేషం.ఈ సినిమాకు సంబంధించి టెక్నీషియన్ల విషయంలోనూ ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ సినిమాలన్నింటికీ దేవిశ్రీ ప్రసాద్ (ణవజఱ ూతీఱ్ూతీఱ్ఱఱ) సంగీతం అందించగా.. ఈ చిత్రానికి మాత్రం ఆయన స్థానంలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాధ్యతలు చేపట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్



ఆమె అందమే వేరయా.. వయసు పెరుగుతున్న చెక్కు చెదరని సౌందర్యం..

దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్‌స్టార్'గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల తార నయనతార గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దశాబ్దాలుగా టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ స్టార్ హీరోల సరసన నటిస్తూ తన హవా కొనసాగిస్తున్నారు. కేవలం సినిమాల వరంగానే కాకుండా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నయన్.. తన లేటెస్ట్ ఫొటోషూట్స్, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటూ అభిమానులకు దగ్గరగా ఉంటారు.తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసింది. అటు కోలీవుడ్‌లో 'మాయ', 'నానుమ్ రౌడీ దాన్', 'అరమ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూ తనకంటూ సపరేట్ మార్కెట్ సృష్టించుకున్నారు. కేవలం సౌత్ ఇండస్ట్రీకే పరిమితం కాకుండా, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంతో హిందీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ సృష్టించారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను



భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..

టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888